# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 23, మార్చి 2026 | 16 పేజీలు




## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

◆పేద విద్యార్థులకు అందుబాటులోకి ఉన్నత విద్య

◆సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

16వ పేజీలో...



# పైలట్ ప్రాజెక్ట్‌గా మహిళా సంఘాలకు.. భవనాలు




### నాణ్యత విషయంలో రాజీ పడొద్దు : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

బుగ్గారం ప్రభాతవార్త

ప్రభుత్వ భవనాల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఏలాంటి రాజీ పడవద్దని అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం రోజున బుగ్గారం మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. బుగ్గారంలో రూ.25 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డుకు, రూ.10 లక్షలతో నిర్మించే మహిళా సంఘాల వీవో భవనానికి, వెల్గొండ గ్రామంలో రూ. 5 లక్షలతో చేపట్టి డ్రైనేజీ పనులు, రూ. 15 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణం, రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల అవసరాల కోసం నిర్మించే నిర్మాణాలలో నాణ్యత లో ఏలాంటి రాజీ లేకుండా కాంట్రాక్టర్ ద్వారా పని చేయించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. భవన నిర్మాణాలు సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో మహిళా సంఘాలకు కావలసిన వీవో భవనాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని నిర్మాణాలు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వీవో భవనాల్లో కావలసిన మోలిక సదుపాయాలకు అవసరమైతే అదనపు నిధులు ఇస్తామని మంత్రి

2 లో..



## ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీకి జీవన్‌రెడ్డి రాజీనామా

### కాంగ్రెస్‌లో కొనసాగే పరిస్థితి లేదు

అభిమానులు.. శ్రేయోభిలాషులతో సమావేశం

కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా

కొన్ని నెలలు ప్రజాక్షేత్రంలోనే ఉంటా

ఏ పార్టీలోకి వెళ్లే ఆలోచన ఇప్పుడే లేదు

నాలుగు దశాబ్దాల అనుబంధం తెంచుకోవడం నాకు బాధాకరమే

మాజీ మంత్రి జీవన్ రెడ్డి..

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీలో కొనసాగే పరిస్థితి లేదని ఈనెల 25న అభిమానిలు కార్యకర్తలతో కలిసి నేను రాజీనామా చేస్తున్నాను అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ 20 మాసాల నుండి జగిత్యాల లో జరుగుతున్న పరిణామాలు కాంగ్రెస్ లో కొనసాగటం ఆలోచించుకునే పరిస్థితి నీ కల్పించారు అన్నారునా సమస్యకు పరిష్కారం లేకపోవడంతో

2 లో..



2వ పేజీలో...

## అంకెల గారడీతో తెలంగాణను తిరోగమనంలోకి నెట్టిన కాంగ్రెస్ బడ్జెట్

ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

వ్యవసాయ రంగానికి తీరని అన్యాయం

దళితుల అభయ హస్తానికి పాతర

దళితులను ఘోరంగా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

అంకెల గారడీతో తెలంగాణను తిరోగమనంలోకి నెట్టిన కాంగ్రెస్ బడ్జెట్ అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. ఆదివారం పెద్దపల్లిలో మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, పుట్ట మధుకర్ లతో కలిసి ఏర్పాటు చేసిన

## పైలెట్ ప్రాజెక్టుగా మహిళా సంఘాలకు భవనాలు

### మొదటి పేజీ తరువాయి..

తెలిపారు.బుగ్గారం మండల కేంద్రంలో నక్క లక్ష్మికి మంజూరైన ఇందిరమ్మ ఇంటిని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. నిరుపేదల సొంతింటి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుందని మంత్రి అన్నారు. నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇళ్ల ను త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి అన్నారు.వెలుగొండ గ్రామంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఎదురుగా వచ్చిన దివ్యాంగుడు శాఖపురం శ్రీనివాస్ తో మంత్రి మాట్లాగా కొత్త ట్రై సైకిల్ ఇప్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. శ్రీనివాస కు పెన్షన్ వస్తున్న విషయంపై ఆరాతీసిన మంత్రి లక్ష్మణ్ కుమార్ వెంటనే వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం సర్పంచ్ నక్కరాజవ్వ, వెలుగొండ సర్పంచ్ నీలం నందిని, సిరికొండ సర్పంచ్ పంచిత ధర్మరాజు, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, తాసిల్దార్ భూమేశ్వర్, ఎంపీడీవో వాసవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్, ఉపాధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, సంతోష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి జీవన్‌రెడ్డి ఈనెల 25న రాజీనామా

### మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీ లో కొనసాగటం సాధ్యం కాదు అని అభిప్రాయానికి వచ్చాను అన్నారునాలుగు దశాబ్దాల అనుబంధం తెంచుకోవడం బాధాకరంగా ఉంది అన్నారు .ఈనెల 25న గొల్లపల్లి రోడ్డు లోని బండారి గార్డెన్ లో అభిమానం కార్యకర్తల తో కలిసి నేను రాజీనామా చేస్తున్నాను, కొన్ని నెలలు ప్రజాక్షేత్రంలో తిరుగుతానని వెంటనే ఏ పార్టీలో చేరబోనని పేర్కొన్నారు.అది నుండి ప్రజల పక్షం నిలబడిఅధికార పార్టీ లో ఉండి కూడా పోరాటం చేసిన అన్నారుఉమ్మడి రాష్ట్రంలో వై ఎస్ రాజశేకర్ రెడ్డి సకాలంలో రుణాలు చెల్లించిన వారికి ప్రోత్సాహకంగా రూ.5000 చెల్లిస్తామని హామీ ఇచ్చి జగిత్యాలలో అమలు చేయకపోవడంతో రైతులకు ప్రోత్సాహకం అందించాలని మంత్రి గా ఉండి కూడా నేను ధర్నా చేసిన అని అన్నారుఎలెక్ట్రిసిటీ అదనపు బిల్లు ఉపసంహరించాలని ఎమ్మెల్సీగా ఉండి కూడా ఉద్యమించిన ప్రజలకు న్యాయం చేసిన నని అన్నారు. నా సమస్యకు పరిష్కారం లేకపోవడంతో శ్రీధర్ బాబు నాతో ఉన్న అనుబంధంతో ఇంటికి వచ్చా మాట్లాడారు అన్నారు .నా సమస్యకు ఎవరి వద్ద పరిష్కారం లేదు అన్నారు.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా చూడాలని సూచించాను అధిష్టానం ఇంతవరకు స్పందించలేదు అన్నారు.ప్రతిపక్ష పార్టీ గా దశాబ్ద కాలంగా పని చేసి, అధికారం వచ్చిన తర్వాత మా హక్కులు కాలరాస్తుంటే ఎంతకాలం భరించాలి ఇక నాకు భరించే ఓపిక లేదు అన్నారుకాంగ్రెస్ పార్టీ ఫిరాయింపు దారులు పార్టీ నీ నడిపిస్తున్నారు.

**రాజకీయమే గౌరవం కోసం..**

ఆ గౌరవం లేకపోవడంతో పార్టీ లో కొనసాగటం వల్ల ప్రయోజనం ఏమిటి రాజీనామా చేయడమే ఉత్తమమని అన్నారునా పరిస్థితి వివరించిన తర్వాత శ్రీధర్ బాబు కూడా సమాధానం చెప్పలేకపోయారు అన్నారుజగిత్యాలలో కాంగ్రెసు ను ఐక్యంగా నిలపడానికి ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు అండగా నిలవడంతో ఈ స్థాయిలో ఎదిగిన స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నది అన్నారు.టీడీపీ పాలనలో సైతం లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది,2014 లో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాం అన్నారు.ఓడిన ఎన్నడూ నాకు ఓటమి అనే భావన రాకుండా..కార్యకర్తలు.. అభిమానులు నాకు అండగా ఉన్నారు అన్నారుమున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తల హక్కుల కోసం పోరాటం చేసినాలో అసహనం పెరుగుతుంది..

**ప్రత్యర్థి పై పోరాటం చేయటం...**

సహజం కానీసొంత పార్టీ పై పోరాటం చేయటం ఎంత బాధాకరం నా ఉంటుందో అర్థం కావడం లేదు అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో నేను ప్రతిపాదించిన వారికి టిక్కెట్లు వచ్చిన వారికి ఎన్నికల్లో ప్రచారం చేయలేకపోయిన అన్నారు కాంగ్రెస్ లో కొనసాగటం సరి కాదని, వైదొలగాలని అభిప్రాయానికి వచ్చిన అన్నారుఈనెల 25 న స్థానిక బండారి గార్డెన్ లో రాజీనామాలు చేసి రాజకీయ సహచరులు, అభిమానులు, శ్రేయోభిలాషులతో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటాం అన్నారు. రాష్ట్ర నాయకత్వం అధిష్టానం పై నెట్టివేస్తున్నారు ఇది సరికాదు అన్నారు.నాకు అన్యాయం జరగడంలో ఎమ్మెల్యే పాత్ర సైతం ఉంది అన్నారు.తెలంగాణకు ఆధారం ప్రాణహిత నదిప్రాణహిత నీరు వృధాగా పోతున్న నీటిని ఉపయోగించుకోవాలని తుమ్మిడి హెట్టి వద్ద నిర్మాణం చేపట్టాలని గతంలోనే నిర్ణయించారు అన్నారు. ఆదిలాబాద్ నుండి రంగారెడ్డి వరకు త్రాగు నీరు, సాగు నీరు పారిశ్రామిక అవసరాలకు ఆధారం ప్రాణహిత,తుమ్మడి హెట్టి జాప్యం తో ఉత్తర తెలంగాణ కరువు తలెత్తే ప్రమాదం ఉంది అన్నారు.ఇంత వరకు మేడిగడ్డ పునరుద్దరణ చేపట్టడం లేదు.కాంట్రాక్టర్ మరమతు పనులు చేపట్టకపోతే ప్రభుత్వమే చేపట్టి, కాంట్రాక్టర్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చు కదా అన్నారు.తుమ్మిడి హెట్టి బ్యారేజ్ నిర్మాణం ఎన్నికల్లో మేనిఫెస్టో లో పొన్నారు అన్నారుప్రజాహిత అంశాలు విస్మరించడం ఎంత వరకు సమంజసం అన్నారు.రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల ప్రభావం జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పై ప్రభావం చూపుతుంది అన్నారు

**మంత్రిగా నాకు అర్హత ఉంది ...**

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా..మండలి లో ఒంటరి పోరు చేసిన అన్నారు సి ఎం రేవంత్ రెడ్డి.. భట్టి విక్రమార్క లా నేను నా స్థాయిలో పోరాటం చేసిన నన్ను ఎందుకు గుర్తించలేదు అన్నారునా సంయమనానికి పరిమితి ఉండదా ఎన్ని రోజులు ఇంకా భరించాలి అన్నారుప్రజాస్వామ్యంలో నా స్వేచకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్న అన్నారు 25 నా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాం అన్నారుజగిత్యాల తో నా అనుబంధం ఎవరు తెంచలేరు.. నా చివరి శ్వాస వరకు జగిత్యాల తో అనుబంధం కొనసాగుతుంది ప్రజలకు సేవ చేస్తూ నే ఉంటాను అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దుర్గయ్య పుప్పాల అశోక్ సురేందర్ రాధా కిషన్ రావు దామోదర్ రెడ్డి రామచందర్ రెడ్డి మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంకెల గారడీతో తెలంగాణను తిరోగమనంలోకి నెట్టిన కాంగ్రెస్ బడ్జెట్

### మొదటి పేజీ తరువాయి..



మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3,24,234 కోట్ల రూపాయల బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్కీములకు గండికొట్టి స్కామ్ లను ప్రోత్సహిస్తోందని, కేసీఆర్ పేరును కనుమరుగు చేసేందుకు సంక్షేమ పథకాలను అటకెక్కిస్తోందని మండిపడ్డారు. పదేళ్లలో 16 శాతం వృద్ధిరేటుతో దేశంలోనే నంబర్ వన్ గా ఉన్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ అప్పుల ఊబిలోకి నెట్టిందని, రెండున్నరేళ్లలో 3.47 లక్షల కోట్ల అప్పు చేశారని ధ్వజమెత్తారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. గత బడ్జెట్ లో 56,083 కోట్లు కేటాయించి, తాజా బడ్జెట్ లో 50,713 కోట్లకు తగ్గించి 5,370 కోట్ల రూపాయల కోత పెట్టారని వివరించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇచ్చే 2500 రూపాయలు, తులం బంగారం, యువతులకు స్కూటీల హామీలపై బడ్జెట్ లో రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. గృహజ్యోతి పథకాన్ని కేవలం 48 లక్షల కుటుంబాలకే పరిమితం చేసి 12 లక్షల కుటుంబాలకు అన్యాయం చేశారని పేర్కొన్నారు.

వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాల్సిన ప్రభుత్వం నిధుల్లో 1,260 కోట్ల రూపాయల కోత పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా కింద ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి, కేవలం 18 వేల కోట్లు మాత్రమే కేటాయించి నిధులు పెంచేది లేదని తేల్చేశారని మండిపడ్డారు.

సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న హామీపై స్పష్టత లేదని, ఇందిరమ్మ పేరుతో ప్రకటించిన 1.15 కోట్ల కుటుంబాల జీవిత బీమా పథకం అమలుపై ప్రభుత్వం సన్నాయి నొక్కులు నొక్కుతోందని ఎద్దేవా చేశారు.

దళితులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తున్నామని చెప్పే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎన్నికల్లో ఇచ్చిన 12 లక్షల రూపాయల అభయ హస్తం పథకాన్ని పూర్తిగా విస్మరించారని దుయ్యబట్టారు.

1,023 గురుకుల పాఠశాలలను నిర్వీర్యం చేసేందుకు రేవంత్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని, విద్యా రంగం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలన అంటే కష్టాలు, కన్నీళ్లు, కూల్చివేతలేనని ఆయన మండిపడ్డారు.

ఈ మీడియా సమావేశంలో బీ.ఆర్.ఎస్ పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, గోవు ఐలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, నారదాసు మారుతీ, పూదరి చంద్ర శేఖర్, కేధం కిషోర్, అఫ్జల్ బాబా, ప్రేమ్ కుమార్, గాజుల అరుణ్, నేరటి శ్రీనివాస్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, దాసరి బాలరాజు, కుమార్ నాయక్, మేకల కొమురయ్య, కుమార్ యాదవ్, బోన్ల అశోక్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటాలి.. ప్రకృతిని కాపాడాలి..

### మంత్రి సీతక్క

### అడవుల సంరక్షణతోనే భవిష్యత్ భద్రం.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** అడవుల సంరక్షణతోనే సుస్థిర భవిష్యత్తుకు పునాది పడుతుందని రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. స్వచ్ఛమైన ప్రాణవాయువుకు అడవులే మూలా ధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పసరలో ప్రపంచ అటవీ దినోత్సవం సందర్బంగా నిర్వ హించిన అవగాహన ర్యాలీలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ పాల్గొన్నారు.అడవులే జీవనాధారం. అడవులు వర్షపాతం, పర్యావరణ సమతుల్యతకు కీలకమని, అవి లేకపోతే మానవ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని మంత్రి హెచ్చరించారు.అటవీ నష్టం చేస్తే కఠిన చర్యలు.అడవులకు నిప్పు పెట్టడం, చెట్ల నరికివేత, వన్యప్రాణుల వేటపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు, యువత అటవీ సంరక్షణలో భాగస్వామ్యం కావాలని, ములుగు జిల్లాను దేశానికే ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు.



## మల్లూరు శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న టీపీసీసీ అబ్జార్వ్ లు

మంగపేట మార్చి22, ప్రభాత వార్త.



మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో స్వయంభూ గా వెలిసిన శ్రీ హేమచల లక్ష్మి నరసింహా స్వామి వారి దర్శనం కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ జంరల్ సెక్రటరీ కొప్పుల ప్రవీణ్ కుమార్, ప్రసన్న కుమార్ శర్మ, రాష్ట్ర అబ్జార్వ్ గంపా వేణుగోపాల్ స్వామి గారి దర్శనం కు విచ్చేయగా ఆలయ అర్చక బృందం స్వామివారి చరిత్ర తో పాటుగా ఆలయ విశిష్టత తెలిపి ఆశీర్వచన చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి,జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు,జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్ర బాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, మాజీ చైర్మన్ తోట రమేష్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చిట్టుపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రంగారి సురేష్, పూజారి సమ్మయ్య, మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, బసరికాని హరికృష్ణ,గద్దం చిరంజీవి పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో దళితులకు తీవ్ర అన్యాయం

సారంగాపూర్ ప్రభాత వార్త :

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని మండల బిఆరెస్ నాయకులు పేర్కొన్నారు ఆదివారం సారంగాపూర్ మండల కేంద్రంలో దళితుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ...కెసిఆర్ గారి హయాంలో దళితులకు 30 వేల కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగింది అందులో 17 వేల కోట్లు దళిత బందుకే ఇచ్చిన ఘనత కేసిఆర్ గారికే దక్కుతుందని అన్నారు. దళిత బంద్ కింద కేసీఆర్ గారు 10 లక్షలు ఇస్తే నేను 12 లక్షలు ఇస్తా అని రేవంత్ రెడ్డి అబద్ధపు మోసపూరిత హామీలు ఇచ్చి ఇప్పుడు బడ్జెట్లో దళిత బంధుకు ఒక రూపాయి కూడా కేటాయించకపోవడం దళిత సమాజన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని అన్నారు. దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కేసీఆర్ గారు ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా దళిత బంధు పథకాన్ని అమలు చేస్తే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దళిత బంధు పథకాన్ని నీరు కార్చే ప్రయత్నం చేశారు. కెసిఆర్ గారు దళితుల కోసం అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం కింద చాలామంది దళితులు బయట దేశం వెళ్లి చదువుకున్నారని ఇప్పుడు కనీసం హాస్టల్లో మంచి తిండి



కూడా పెట్టడం లేదని అన్నారు త్వరలోనే దళితులందరూ కలిసి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల దళిత నాయకులు ఎండబెట్ల ప్రసాద్, అనంతుల గంగారెడ్డి, మ్యాకల జలంధర్, తోట జయకర్,మేసు భీమా నర్సయ్య, రాగుల లింగారెడ్డి, అల్లేపు సురేష్, పల్లేపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో ముఖ్యమంత్రి సమావేశాన్ని వీక్షించిన రైతులు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో ఆదివారం రైతు వేదికలో ఏఈఓ పరిధిలోనీ వివిధ గ్రామాల నుండి రైతులను నర్మెట్ట గ్రామం, నంగునూరు మండలం,సిద్దిపేట జిల్లా లో జరిగే ప్రజాపాలన రైతు ఉత్స వాల కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు వెళ్లినట్లు మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా ఏవో ప్రత్యూష మాట్లాడుతూ రైతు వేదికలలో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా మండల రైతులు ఆదివారం జరిగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని రైతు వేదికలలో రైతులు వీక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా యాసంగి రైతు భరోసా పథకం ను ప్రారంభించారు.అదేవిధంగా నర్మెట్ట గ్రామంలో 300 కోట్ల నిధులతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ,రిఫైనరీ మిల్లు ప్రారంభించారు. రైతు సోదరులు పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు సాధించి,అధిక ఆదాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి టి.ప్రత్యూష,తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,పెద్దపూర్ పంచాయతీ కార్యదర్శి తీగల సతీష్,అడ్డగుంట నరసయ్య,ఏఈఓ కిరణ్మయి,గ్రామ పాలకవర్గం సభ్యులు,వివిధ గ్రామాల నుండి రైతులు వెళ్లి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా చూశారు.

# ఆయిల్ ఫామ్ కర్మాగారాన్ని సందర్శించిన ఖానాపూర్ రైతులు

మంథని రూరల్ ప్రభాతవార్త;



మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన రైతులు ఆదివారం ఆయిల్ ఫామ్ కర్మాగారాన్ని సందర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ఉత్సవాల బహిరంగ సభకు ఖానాపూర్ ఎక్లాస్పూర్ గ్రామ రైతులు భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతులు ఆయిల్ ఫామ్ కర్మాగారాన్ని పరిశీలించి, పండ్ల ప్రాసెసింగ్ విధానం, నూనె ఉత్పత్తి ప్రక్రియ, మార్కెటింగ్ అవకాశాలపై ప్రత్యక్షంగా అవగాహన పొందారు. ఆయిల్ ఫామ్ సాగు ద్వారా రైతులకు లాభదాయకమైన అవకాశాలు ఉన్నాయని అధికారులు వివరించారు.అదేవిధంగా సాగు పద్ధతులు, దిగుబడి పెంపు, మార్కెట్ ధరలపై రైతులు పలు సందేహాలు నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో ఏఈఓ మురళి, మధు,దొనగోర్ల శ్రీనివాస్,బూడిద రమేష్, నర్ర రమేష్,జంజర్ల శ్రావణ్, నరమళ్ళ రణధీర్,ఆర్ల భాస్కర్,ఆర్ల మహేందర్, మంథని రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

# బహుగుళ్ళ గుట్టపై వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

మొట్టమొదటిసారిగా అత్యంత వైభవంగా

సత్యనారాయణ స్వామి వ్రతం



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని బహుగుళ్ళ గుట్టపై ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఆదివారం బహుగుళ్ళ గుట్టపై గంప రాధిక భాస్కర్ దంపతులు మొట్టమొదటిసారిగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహించి భక్తి చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ మాట్లాడుతూ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కృషితో ప్రభుత్వం బహుగుళ్ళ గుట్టకు రెండు కోట్ల రూపాయలతో సిసి రోడ్డు, విద్యుత్ సౌకర్యం కల్పించడంతో ఈ క్షేత్రం ఆధ్యాత్మికంగా మరింత వెలుగులోకి వచ్చిందని కొనియాడారు. మౌలిక వసతులు సమకూరడం వల్ల ఈ పుణ్యక్షేత్రం భక్తులకు చేరువయ్యిందని తెలిపారు. స్వామివారి కృపతో విఘ్నేశ్వర స్వామి, జోడు లింగాలు, వేంకటేశ్వరస్వామి వంటి అనేక దేవతా మూర్తుల సన్నిధిలో ఈ వ్రతం జరగడం విశేషమని చెప్పారు. ఆధ్యాత్మికత వెల్లివిరిసే ఇలాంటి వ్రతాలు, పూజలు భవిష్యత్తులో మరిన్ని జరగడం ద్వారా బహుగుళ్ళ దేవస్థానం మహిమాన్విత క్షేత్రంగా అభివృద్ధి చెందుతుందని రాకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న గంప రాధిక భాస్కర్, గంప మోనిక కుమార్, గంప దుర్గా క్రిష్ణ తమ కుటుంబ సౌభాగ్యం కోసం, లోక శాంతి కోసం స్వామివారిని ప్రార్థించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటి జగదీశ్వర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ఆరు గారంటీలకు బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు న్యాయవాది గుంటి జగదీశ్వర్ ధన్యవాదాలు తెలిపారుపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలవడం జరిగింది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించినందుకు, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసినందుకు ముఖ్యమంత్రి కి జగిత్యాల జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ న్యాయవాది జగదీశ్వర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

# నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత: కేసు నమోదు

వీణ వంక,ప్రభాత వార్త:

వీణ వంక మండలం కోర్కల్ మానేరు వాగు నుండి ట్రాక్టర్లు,కొండపాక నుండి ఒక ట్రాక్టర్ అదే గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ల యజమానులు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా అటు వైపు గా.ఆదివారం గస్తీ గా వెళ్లగా మండలములోని రామకృష్ణ గ్రామ సమీపాన ఎదురుకావడంతో ,వాటిని పోలీస్ స్టేషన్ కు తరలించి యజమాని,డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి ఆదివారం తెలిపారు.

# ప్రమాదవశాత్తు గీత కార్మికుడికి గాయాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మండలంలోని ఇప్పల నర్సింగాపూర్ గ్రామములో ఆదివారం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి పల్లె రవి అనే గీతా కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయని గ్రామస్తులు అన్నారు. గాయపడిన రవిని 108లో ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు.

# ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి వ్యక్తి మృతి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని బర్తిపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చేపలు పట్టడానికి వెళ్లి గోదావరి నదిలో పడి మృతి చెందినట్లు ఎస్సై నవీన్ ఆయన తెలిపిన వివరాల ప్రకారం భర్తీ పూర్ గ్రామానికి చెందిన చేట్టి వెంకటేష్ శనివారం మధ్యాహ్నం గ్రామ శివారులోని గోదావరి నదిలో చేపలు పట్టుట కోసమని ఇంట్లో నుంచి వెళ్లి చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందినట్లు తన తల్లి చేట్టి రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# తాటిచెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలో ప్రమాదం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

తాటిచెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గీత కార్మికుడు సిద్దగోని రవి తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన తల, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి గీత కార్మికులు వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం సిద్దగోని రవిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి నిరక్ష్యంగా బైక్ నడిపి ఢీకొట్టిన వ్యక్తిపై కేసు నమోదు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జగిత్యాల పట్టణ పరిధిలోని కరీంనగర్ రోడ్డులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వోద్ది హరీష్ 54 అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు.జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.పట్టణంలోని గుట్ట రాజరాజేశ్వర ఆలయ రోడ్డులో గల గోకుల నందన అపార్ట్మెంట్‌లో నివాసముంటున్న వోద్ది హరీష్,శనివారం రాత్రి సమయంలో తన మిత్రులతో కలిసి కరీంనగర్ రోడ్డులోని శ్రీనివాస రెస్టారెంట్‌లో భోజనం చేశారు.అనంతరం బయటకు వచ్చి,వాసవి గార్డెన్స్ ముందు పార్క్ చేసిన తన కారు వద్దకు నడుచుకుంటూ వెళ్తుండగా,జగిత్యాలకు చెందిన సయ్యద్ సాహిల్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా,నిరక్ష్యంగా నడుపుతూ వచ్చి హరీష్‌ను బలంగా ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో హరీష్ తలకు తీవ్రమైన గాయం కావడంతో,వెంటనే ఆయన మిత్రులు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు.మృతుని కుమారుడువోద్ది సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు.

# పొలిమేర దాటి మట్టి తరలింపు - గ్రామాల ఒప్పందానికి తూట్లు

**మేడిపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని విలయతాబాద్ గ్రామ పరిధిలోని వరద కాలువ మట్టిని అక్రమంగా తరలిస్తున్న ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. కొండాపూర్, విలయతాబాద్ గ్రామాల మధ్య ఉన్న మట్టిని పొలిమేర దాటి మట్టిని తరలించడం పై గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రెండు గ్రామాల ప్రజా ప్రతినిధులు, కమిటీ సభ్యులు కలిసి మట్టిని కేవలం రెండు గ్రామాల అవసరాల కోసం మాత్రమే ఉపయోగించాలని, పొలిమేర దాటి తీసుకెళ్లకూడదని ఒక తీర్మానం చేసుకున్నారు. అయితే ఆ ఒప్పందానికి విరుద్ధంగా, వారం కూడా గడవకముందే గత రెండు రోజులుగా మట్టిని ఇతర గ్రామాలకు





అక్రమంగా తరలిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రంజాన్ సెలవులు, ఆదివారం కలిసి రావడంతో ఎవరూ అడ్డుకోవరన్న భావనతోనే ఈ చర్యలు జరుగుతున్నాయని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇలాంటి అక్రమాలు ఇకపై జరగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామస్థుల అభ్యర్థన మేరకు సంబంధిత అధికారులు స్పందించి, తీసుకున్న నిర్ణయాలను కచ్చితంగా అమలు చేయించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం..

## .కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త**

తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్య తలెత్తిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కోరుట్ల మండలం మోహన్ రావు పేట కు చెందిన గుండవేని శ్రీనివాస్



అనారోగ్యానికి గురవగా ఆసుపత్రిలో చికిత్స కోసం 4 లక్షల 50 వేల రూపాయల విలువ గల ఎల్ఓసి ని అందజేశారు బాధితుడు శ్రీనివాస్ కు ఎల్ఓసి మంజూరు కు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు అది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మోహన్ రావు పేట సర్పంచ్ సరికెల లతికా నరేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం నాయకులు పత్తిపాక రాజు సంద మహేష్ జాగర్ల మహేష్ ముస్కెమ్ దినేష్ పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ, మల్లన్న స్వామి జాతర

## అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**భీమారం, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని భీమారం మండలం మోత్కరావుపేట గ్రామంలో శ్రీ ఎల్లమ్మ మరియు మల్లన్న స్వామి వారి జాతర మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆది శ్రీనివాస్‌కు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భాలయంలో అమ్మవారికి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి





మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి జాతరలు భక్తిభావంతో పాటు సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జాతరకు ముస్తాబౌతున్న నాగులమ్మ దేవాలయం

**కోరుట్ల రూరల్ ప్రభాత వార్త**

కోరుట్ల మండలం నాగులపేట గ్రామం లో గత వంద సంవత్సరాల క్రితం స్వయంగా వెలసిన నాగులమ్మ భక్తుల కొంగుబంగారామై కోరిన కోరికలను తీర్చుతు ఉన్న నాగులమ్మ దేవాలయ జాతర మహోత్సవం రేపు అనగా సోమవారం రోజున నాగులాపేట గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించ బడుతుంది. జాతరకు రంగురంగుల విధ్యుత్ కాంతులలో విరాజిల్లుతు జాతర మహోత్సవా నికి సిద్దమోతుందని దేవాలయ అధ్యక్ష, కోశాధికారి



నాగరాజు, రామకృష్ణ లు మరియు గ్రామ సర్పంచ్ గంగజల భాస్కర్ రెడ్డి తెలిపారు. కావున జాతర మహోత్సవానికి కోరుట్ల పట్టణ పరిసర గ్రామల ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు. ఈ కార్యక్రమం లో లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, సాగర్, చంద్రశేఖర్, శ్రీకాంత్, తిరుమల్, ఉదయ్, విశ్వతేజ, స్వామి, రాజరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## శిక్షణ కార్యక్రమం

**కోరుట్ల రూరల్ ప్రభాతవార్త**



ఆదివారం నుండి 5 రోజుల పాటు కోరుట్ల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వార్డు మెంబర్లకు పంచాయతీరాజ్ చట్టం మరియు గ్రామ పంచాయతీకి సంబంధించిన పరిపాలనలో వారి పాత్ర మరియు భాద్యతలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ , ఎంపీవో రాజశేఖర్ , గివీగి లు అపర్ణ మరియు ఆదిరెడ్డి మరియు వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ రాధాకృష్ణ కళ్యాణం



**కోరుట్ల, మార్చి 22:**

కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో శ్రీ రమణానంద మహర్షి గీతాశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శ్రీహరి స్వాముల కరకమలంలచే ఆదివారం రాధాకృష్ణ ల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆశ్రమ 47 వార్షికోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండ్ల సరోజన, ఎల్లేటి పుల్లారెడ్డి, శశిధర్ రెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అతి తక్కువ ధరలకే అద్దెకు ఆర్టీసీ బస్సులు

**కోరుట్ల, మార్చి 22:**



పెళ్ళిళ్లకు,విహారయాత్రలకు మరియు పుణ్యక్షేత్రాల సందర్శనకు అతి తక్కువ ధరలకే అద్దెకు ఆర్టిసి బస్సులను ఇస్తున్నామని ఇట్టి అవకాశాన్ని కోరుట్ల పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ గారు ఒక ప్రకటనలో తెలిపినారు. పెళ్లిళ్లకు విహారయాత్రలకు పుణ్యక్షేత్రాలు సందర్శనకు ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకొని క్షేమంగా వెళ్లి సురక్షితంగా మీ యొక్క గమ్యస్థానాలకు చేరుకోవాలని.. ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం సుఖవంతం శుభప్రదమని తెలుపుతూ... ప్రతి ఒక్కరూ ఆర్టీసీని ఆదరించగలరని అలాగే మరిన్ని వివరాల కొరకు 9963961503,9440485576 నెంబర్లను సంప్రదించగలరని తెలపడం జరిగింది

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

## ◗మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 22, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి తరగతి గదులు, వంటశాల, భోజన శాల, నిత్యావసర సరుకుల నిల్వలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, హాజరు పట్టికలు, వసతి గదులు, పరిసరాల పరిశుభ్రత పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేయడం జరుగుతుందని, శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి జీవితంలో పూర్వ ప్రాథమిక విద్య ఎంతో కీలకం

**-గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్**

**-గాయత్రి విద్యానికేతన్‌లో యూకేజీ కాన్వకేషన్ వేడుక**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

విద్యార్థి జీవితంలో పూర్వ ప్రాథమిక విద్య ఎంతో కీలకం అని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం గాయత్రి విద్యానికేతన్‌లో యూకేజీ కాన్వకేషన్ వేడుక ఘనంగా జరిగింది. యూకేజీ చిన్నారులు పూర్వ ప్రాథమిక విద్యను విజయవంతంగా పూర్తిచేసుకుని ప్రాథమిక విద్యలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు ఆడుతూ పాడుతూ నేర్చుకునే ఈ దశలో బలమైన పునాది ఏర్పడుతుందని, యూకేజీ పూర్తి చేసి మొదటి తరగతిలో అడుగుపెడుతున్న



ఈ సందర్భాన్ని గుర్తుండిపోయేలా మార్చడం తమ లక్ష్యమని వివరించారు. కార్యక్రమంలో చిన్నారులు పాటలు పాడి, నృత్యాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ వేడుకలో కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్, యూకేజీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ విజయరమణారావుకు బ్రాహ్మణ సంక్షేమ సంఘం సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రభుత్వ విప్‌గా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు శాలువాలు కప్పి, పూలమాలలతో శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వేద పండితులు విజయరమణారావుకు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనాలు అందించారు. ఎమ్మెల్యే విజయరమణారావుకు సముచిత స్థానం దక్కడం సంతోషకరమని, వారు మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని సంఘం అధ్యక్షులు వెంకటకిషన్ రావు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోకూరి లక్ష్మణరావు, ఎరబాటి రమాకాంత్ రావు, నరసింహారావు, శ్రవణ్ కుమార్, పురం సురేశ్ చందర్ రావు, శ్రీనివాసరావు, వేదమూర్తులు నిట్టూరు భార్గవ రామశర్మ, మల్లోజుల సత్యనారాయణ శర్మ, వల్లూరు సత్యనారాయణ శర్మ, పెండ్యాల మహేష్ శర్మ, శ్రీనివాస శర్మ, వెంకటేశ్వర శర్మ, మల్లోజుల రాజేందర్ శర్మ పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

**-ఎమ్మెల్యేకు విశ్వబ్రాహ్మణ సంఘం విజ్ఞప్తి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అగ్నిప్రమాద బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కట్ట రాజానందం కోరారు. ఆదివారం పెద్దపల్లిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుని కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కట్ట రాజానందం మాట్లాడుతూ ఓదెల మండలం పొత్కపల్లికి చెందిన పుప్పాల రమేష్ అనే వడ్రంగి కార్మికుడి కార్పెంటర్ షాప్ అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో టేకు కలపతో పాటు పది రకాల మిషన్లు కాలిపోగా 15 లక్షల రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని వివరించారు. కర్ర పని చేస్తూ జీవనోపాధి పొందుతున్న పుప్పాల రమేష్ కుటుంబం ప్రస్తుతం వీధిన పడిందని, అధికారులతో మాట్లాడి బాధితుడికి తగిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రమేష్, నాగవెళ్ళి శ్రీమన్నారాయణ, కందుకూరి ప్రకాశరావు, అంజయ్య పాల్గొన్నారు.

# దంత సమస్యలను నిరక్ష్యం చేయొద్దు

**దంత వైద్యురాలు వనిమల్లన్నపేటలో ఉచిత దంత వైద్య శిబిరం**

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉందని జగిత్యాలకు చెందిన సృజన డెంటల్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్. వనిత అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో డా. సృజన డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వనిత ఉచిత దంత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించి గ్రామ ప్రజలకు దంత పరీక్షలు చేసి, నోటి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ శిబిరానికి సుమారు 100 మంది ప్రజలు దంత వైద్య సేవలకు హాజరై ఉచితంగా వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా వైద్యులు వనిత మాట్లాడుతూ ప్రతిరోజూ దంత పరిశుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా డెంటల్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధెంకి లక్ష్మీ మల్లారెడ్డి, నాయకులు అవారీ చందు, కడమండ వెంకటి, గ్రామ యువకులు, ప్రజలు, మాన్‌కైండ్ ప్రతినిధి దాసరి ప్రవీణ్ పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సమావేశాని వీక్షించిన రైతులు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోనీ ఓదెల, కనగర్తి, ఇందుర్తి, కొలనురూ, పొత్కపల్లి ఏఈఓ పరిధి లో నీ వివిధ గ్రామాల నుండి రైతులను నర్మెట్ట గ్రామం, నగునూరు మండలం, సిద్దిపేట జిల్లా లో జరిగే ప్రజాపాలన రైతు ఉత్సవాల కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు వెళ్లినట్లు మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భంగా మండలం లోని ఓదెల,గుండ్లపల్లె రైతు వేదికలలో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా మండల రైతులు ఆదివారం జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని రైతు వేదికలలో రైతులు వీక్షించారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో రైతు సంక్షేమా నికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు ఈ సందర్భంగా యాసంగి రైతు భరోసా పథకం ను ప్రారంభించారు అదేవిధంగా నర్మెట్ట గ్రామం లో 300 కోట్ల నిధుల తో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ , రిఫైనరీ మిల్లు ప్రారంభించారు. రైతు సోదరులు పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు సాధించి , అధిక ఆదాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమానికి మండలం నుండి వివిధ గ్రామాల నుండి రైతులు వెళ్లి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా చూశారు రైతు వేదికలో ఏవో భాస్కర్ తో పాటు రైతులు వీక్షించారు

# నర్మెట్టకు తరలివెళ్ళిన రైతులు

ఓదెల, ప్రభాతవార్త:



సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ కర్మాగారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి రాష్ట్ర రైతులకు అంకితం చేయనున్న శుభ సందర్భంగా, ఓదెల మండలం ప్రభుత్వ అధికారులు రైతులతో కలిసి పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ భారీగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని హర్షం వ్యక్తం చేశారు ఈ ప్రాంత రైతుల సంక్షేమం కోసం మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రైతులు సర్పంచ్ పల్లె కనకయ్య, బైరి రవి, మాజీ సర్పంచ్ సామ ఢిల్లీ శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బైరీ రవి ఆలయ ధర్మకర్త. జంగం కొమురయ్య, కందుల అశోక్ , సాతురు రాజేశం ,వెంకటేష్, గోపు రవి , కరుణాకర్ రెడ్డి ,తిరుపతి రెడ్డి , రాజయ్య, మధు, అనిల్, శివ శంకర్, మల్లయ్య, కనకయ్య, సాగర్ ఏఈవో లు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల పట్టణ అరుణి హాస్పిటల్ లో ఆధ్యాత్మిక కుటుంబం ఆర్య వైశ్య సంఘం వారి ఆద్వర్యం లో సభ్యులకు హెల్త్ కార్డులను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,డా.నరేష్,డా.పవన్,డా.హరిత,మహంకాళి రాజన్న,మాజీ కౌన్సిలర్ బోడ్ల జగదీష్,శ్రీనివాస్ కృష్ణ వాసు రాజేందర్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య.**

**మెట్‌పల్లిలో మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం.**





**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** మున్నూరు కాపు నాయకులు రాజకీయంగా ఎదగాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని విదిత్ రెడ్డి గార్డెన్స్‌లో కోరుట్ల నియోజకవర్గ మున్నూరు కాపు పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులకు ఆదివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మున్నూరు కాపు రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్,జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావా వసంత సురేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి విజయ్ ఆజాద్, డాక్టర్ జెఎన్ వెంకట్,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జె. గంగాసాగర్,జిల్లా అధ్యక్షుడు వద్నాల రాజశేఖర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులు సమాజ అభివృద్ధికి కృషి చేయాలని, సమాజ ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సేవలో ముందుండాలని ఆకాంక్షించారు.పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గంగాసాగర్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు మెంబర్లు, ఉపసర్పంచులు,కౌన్సిలర్లు, చైర్మన్లు,మార్కెట్ కమిటీ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామాల అభివృద్ధి,వార్డుల అభివృద్ధితో పాటు గ్రామాలలోకి కొత్తగా వచ్చే వ్యక్తులపై కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే యువత గంజాయి,మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా తగు చర్యలు తీసుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్ జె.ఎన్. వెంకట్,డాక్టర్ పుప్పాల సాగర్ పటేల్, డాక్టర్ సంధ్యారాణి పటేల్, మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, నునుగొండ నరేష్,మెటుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,చెదలు సత్యనారాయణ,మార్గం నరేష్,ఒజ్జెల శ్రీనివాస్,ఆకుల శ్రీనివాస్,పుప్పాల నాగేష్, నోముల రమేష్ రెడ్డి,ఎశమేని గణేష్,జెట్టి రూపేష్,పాల్గొన్నారు.

## బడ్జెట్ లెక్కలన్నీ గారడీయే

**రాజీవ్ యువ వికాసం యువతకు ఉరిపాశం**

**జగిత్యాల బి ఆర్ఎస్ యూత్ ఫైర్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న ఫలాలేమీ లేవని జగిత్యాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం తీవ్రంగా విమర్శించింది.6 గ్యారంటీలు,420 హామీల పేరుతో అధికారం చేపట్టిన ఈ ప్రభుత్వం,అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేస్తోందని వారు ఆరోపించారు. ఆదివారం జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ యువజన నాయకులు ప్రభుత్వ వైఫల్యాలపై ఘాటుగా స్పందించారు. గతంలో కె. చంద్రశేఖర రావు ప్రభుత్వం హయాంలో గురుకుల పాఠశాలలు దేశానికే ఆదర్శంగా ఉండేవని,విద్యార్థులు అక్కడ సీటు కోసం పోటీ పడేవారని వారు గుర్తు చేశారు.కానీ నేడు పరిస్థితి దారుణంగా మారిందని,కనీస వసతులు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తరచూ జరుగుతున్న ప్రమాదాలు, సరైన పర్యవేక్షణ లేకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకులాల్లో చేర్పించాలంటేనే భయపడుతున్నారని వారు పేర్కొన్నారు. యువతను ఆశపెట్టి మోసం చేయడంలో ఈ ప్రభుత్వం సరికొత్త రికార్డులు సృష్టిస్తోందని నాయకులు విమర్శించారు.గత ఏడాది"రాజీవ్ యువ వికాసం" పథకం కింద 6000 కోట్లు రూపాయలు కేటాయించామని చెప్పి,ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని,ఇప్పుడు మళ్ళీ 5800 కోట్లు రూపాయలు కేటాయించామని అంకెలతో మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ, బిసి యువతను నెలల తరబడి ఎంఆర్ఓ,ఎంపీడీఓ కార్యాలయాల చుట్టూ తిప్పించుకుని,ఇంటర్వ్యూల పేరుతో కాలయాపన చేశారే తప్ప,ఏ ఒక్క యువకుడికీ ఆర్థిక సహాయం అందలేదని వారు ఆరోపించారు. ఇది"యువ వికాసం" కాదు,"యువతను మోసం చేసే పథకం" అని ఎద్దేవా చేశారు.ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఊసే లేదని,హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు ధ్వజమెత్తారు.ప్రభుత్వం కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా,వెంటనే గత ఏడాది వచ్చిన అప్లికేషన్లను పరిష్కరించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని,ప్రభుత్వ పతనం జగిత్యాల నియోజకవర్గం నుంచే ప్రారంభమవుతుందని బిఆర్ఎస్ యూత్ హెచ్చరించింది.యువత పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో రూరల్ మండల అధ్యక్షులు హరీష్,ఉప అధ్యక్షులు చందు,ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి నాయకులు నీలి ప్రతాప్ యోహాన్, భగవాన్,భూమేష్,కిషోర్ విజయ్ పాల్గొన్నారు.

## శ్రీరామనవమిని మున్నూరు కాపుల దినోత్సవంగా జరుపుకోవాలి

**రాష్ట్ర సెక్రటరీ జనరల్ హరి అశోక్ కుమార్**

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** శ్రీరామనవమి పండుగను మున్నూరు కాపుల దినోత్సవంగా ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ హరి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పటేండ్లవాడలో ఉన్న హరి నర్సయ్య పటేల్,పుప్పాల నారాయణ పటేండ్ల స్మారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్రేతాయుగం,ద్వాపర యుగాల నుంచే మున్నూరు కాపు సామాజిక వర్గానికి పౌరాణిక చరిత్ర ఉందని అశోక్ కుమార్ గుర్తు చేశారు. మున్నూరు కాపుల కుల మూల పురుషుడు జనక మహారాజు అని,ఆయన కుమార్తె అయి నసీతాదేవి తమ ఆడబి డ్డఅని పేర్కొన్నారు.అందుకే సీతారాముల కళ్యాణం జరిగే శ్రీరామనవమి రోజును మున్నూరు కాపుల దినోత్సవంగా జరుపుకోవడం సముచితమని, ఇందుకు సంబంధించి అనేక చారిత్రక ఆధారాలు ఉన్నాయని వివరించారు. అనంతరం మున్నూరు కాపుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మున్నూరు కాపులను బీసీడి గ్రూప్ నుండి బీసీఏ గ్రూపులోకి మార్చాలని బీసీ కమిషన్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.మున్నూరు కాపుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా "మున్నూరు కాపు కార్పొరేషన్" ఏర్పాటు చేయాలని కోరుతూ ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో జిల్లా మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఆరె దశరథం, కార్యదర్శి మహేందర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక రమేష్,జిల్లా నాయకులు పుప్పాల గంగాధర్, అడప గంగారాం, రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత రెడ్డి, మాజీ కౌన్సిలర్ కూసరి అనిల్ కుమార్, జగిత్యాల క్లబ్ మెంబర్ పుప్పాల నర్సింగా రావు, తాడేపు రమణ, లైశెట్టి వెంకట్, పుప్పాల కిషోర్ కుమార్, దిండిగాల విఠల్, పుప్పాల విజయ, గంగము జలజ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన రైతులు

**ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు**

**చందుర్తి ప్రభాతవార్త** చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి సాగునీటిని విడుదల చేయడం పట్ల ఎన్గల్ గ్రామ రైతులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు, చందుర్తి మండలానికి శ్రీపాద ఎల్లంపల్లి గోదావరి జలాలు రావడంతో ఇట్టి జలాలు చందుర్తి, మల్యాల మీదుగా జోగాపూర్ బండపల్లి గ్రామాలకు చేరడంతో ఎన్గల్ గ్రామంలో పంట పొలాలు ఎండిపోతుండగా ఈ విషయాన్ని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా బండపల్లి నుండి ఎన్గల్ గ్రామానికి సాగునీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యేను కోరడంతో ఎమ్మెల్యే నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించడంతో వెంటనే సంబంధిత అధికారులు నీటిని వదలడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు, ఎండిపోతున్న పంటలకు నీటిని విడుదల చేయడం రైతులకు ఎంతో



మేలు కలుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గసికంటి ప్రభాకర్ అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఏనగంటి శంకర్, లింగంపల్లి సత్తయ్య నాయకులు కాతుబండ సత్తయ్య,లింగంపల్లి హన్మంతు, బోరుగయ లింగయ్య, ఎదురుగట్ల అజయ్, లాండే తిరుపతి, లండే సత్తయ్య, పసుల ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## జగిత్యాల ఏటిఎం హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స

**వృద్ధురాలి కడుపులో నుంచి 7 కిలోల కంతి తొలగింపు**



**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల పట్టణంలోని ఏటిఎం హాస్పిటల్ వైద్యులు అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి ఒక వృద్ధురాలికి ప్రాణాపాయం తప్పించారు. ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన 83 ఏళ్ల అమృతవ్వ గత కొంతకాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ హాస్పిటల్‌కు వచ్చారు. రోగి పరిస్థితిని గమనించిన వైద్యులు వెంటనే సిటి స్కాన్ నిర్వహించారు. పరీక్షల్లో ఆమె కడుపులో భారీ కంతి ఉన్నట్లు గుర్తించారు. 83 ఏళ్ల వయస్సు కావడంతో శస్త్రచికిత్స కొంత రిస్క్ అయినప్పటికీ,వైద్య బృందం చాకచక్యంగా వ్యవహరించి ఆపరేషన్ పూర్తి చేశారు.సుమారు 7 కిలోల బరువున్న భారీ కంతిని కడుపులో నుంచి విజయవంతంగా తొలగించారు.ఈ క్లిష్టమైన ఆపరేషన్‌ను ప్రముఖ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్,డాక్టర్ కార్తీక్,డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షించి విజయవంతం చేశారు.సకాలంలో స్పందించి,అత్యాధునిక వైద్యంతో తన ప్రాణాలు కాపాడిన వైద్యులకు వృద్ధురాలి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం రోగి కోలుకుంటున్నట్లు హాస్పిటల్ వర్గాలు వెల్లడించాయి.

## సాటా ఆధ్వర్యంలో ఉగాది, రంజాన్ వేడుకలు.

**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:**

సౌదీ అరేబియాలోని రియాద్ నగరంలో సౌదీ అరేబియా తెలుగు సంఘం (సాటా) ఆధ్వర్యంలో ఉగాది, రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయుల సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేసే విధంగా ఉగాది, రంజాన్ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా సాటా రియాద్ అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చ మాట్లాడుతూ ఉగాది, రంజాన్ పండుగలను కలిసి జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టాసా సౌదీ అరేబియా అధ్యక్షుడు స్వామి స్వర్ణ, సాటా ఫౌండర్ మల్లేశన్, సాటా రియాద్ కోర్ టీం సభ్యులు శర్వాణి విద్యాధరణి, కోకిల ఒత్లూరి, ప్రీతి చౌహాన్, । మహమ్మద్ నూరుద్దీన్, యోగేశ్వర రావు వీరవల్లి, సింగ నరేష్ కుమార్, అహ్మద్ అబ్దుల్ కరీం, మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్, మిధున సురేష్, ముదిగొండ శంకర్, మురళీ క్రిష్ణ బూసి, లోకేష్ తాళ్ళ అబ్దుల్ నయీం ఖయ్యూమ్, అయాజ్, ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్, అహ్మద్ మోహియుద్దీన్ రోజ్దార్ సయ్యద్ (అస్లాం), ఫణి కుమార్ అయ్యగారి, పెంటపాటి శ్రీ చరణ్ మహమ్మద్ కమిల్, దూడం సంజీవ్, శేఖర్ పదాల తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆహ్వాన పత్రిక అందజేత

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని 8వ వార్డు హనుమాన్ నగర్‌లో వెలసిన అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించను న్నశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి.ఈ వేడుకకు భక్తులందరూ హాజరు కావాలని కోరుతూ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు మర్యాదపూర్వక ఆహ్వాన పత్రికలను పంపిణీ చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ,లోక కళ్యాణం కోసం నిర్వహించే ఈ పవిత్ర వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించాలని కోరారు.వార్డులోని ప్రముఖులకు,భక్తులకు స్వయంగా ఆహ్వానాలు అందజేసి,సీతారాముల కళ్యాణాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వానరాశి తిరుమలయ్య,మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్,మధు,కొమురయ్య, రామకిస్ట్,గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమాభివృద్ధికి నిధులు కేటాయించేలా కృషి చేయాలి




### రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ కు వార్డు సభ్యుల వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గ్రామ సమాభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు కేటాయించేలా కృషి చేయాలని మేజర్ పంచాయితీ వార్డు సభ్యులు ఆదివారం రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్ల హుస్సేన్ కు వినతి పత్రం అందజేశారు. రంజాన్ పర్వదిన వేడుకల్లో భాగంగా చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ కు సభ్యులు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని వార్డుల వారిగా అభివృద్ధి జరిగే విధంగా ప్రభుత్వం నుండి నిధులు వచ్చేలా కృషి చేయాలని వినతి పత్రంలో కోరారు. అదేవిధంగా పెద్దమ్మ స్టేజి వద్ద ఎక్స్రెస్ బస్ స్టాప్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని మాట్లాడుతూ వార్డు సభ్యులు అంతా ఐక్యమత్యంగా ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పుట్టి పెరిగిన ఊరు, గ్రామాన్ని ఎన్నటికీ మర్చిపోనని పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. మధ్యవర్తిత్వానికి తావు లేకుండా ఏ పని ఉన్న నేరుగా వచ్చి సమస్యను విన్నవిస్తే తన వంతు సహాయం అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు, చిలుక ప్రశాంత్, పిట్ల శ్రీమతి, అక్కపల్లి శిరీష, ఎగదండి అర్జున్ , గొల్ల సుశాంతిక, వీరబోయిన శ్రావణి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సుప్మా అధ్యక్షుడిగా జగన్ గౌడ్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: శాతవాహన యూనివర్సిటీ ప్రైవేటు డిగ్రీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సూప్మా నూతన అధ్యక్షుడిగా రాజన్న జిల్లాకు చెందిన గుగ్గిళ్ళ జగన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆదివారం సుల్తానాబాద్ లోని ఫంక్షన్ హాల్ లో జరిగిన సూప్మా జనరల్ బాడీ సమావేశంలో ఈ ఎన్నికలను నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్ కు చెందిన గోవిందవరం కృష్ణ, కోశాధికారిగా ధర్మపురి కి చెందిన సంగోజు అంజయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లాలో శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ప్రైవేటు డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలపై చిత్తశుద్ధితో పోరాడి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని నూతన కార్యవర్గం సభ్యులు తెలిపారు. సూప్మా పూర్వ ప్రతినిధులు వెంకటేశ్వరరావు శ్రీపాద నరేష్ కొలనూరు శేఖర్ రెడ్డి శాలువాతో సత్కరించారు ఈ సమావేశంలో వివిధ కళాశాల నిర్వాహకులు ఊట్కూరి రవీందర్ రెడ్డి, డిగ్రీ కాలేజీల నిర్వాహకుల సంఘం రాష్ట్ర కార్యదర్శి యాద రామకృష్ణ, సుప్మా పూర్వ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు , నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు అన్యాయం

ముస్తాబాద్ ప్రభాత వార్త

:శాసన సభలో ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో బీసీలకు 12511 కోట్లు కేటాయించడంపై బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి తీవ్ర ఆసంతృప్తి వ్యక్తం చేశాడు.తెలంగాణ రాష్ట్రములో బీసీల జనాభా 56 శాతం వుంటే,మొత్తం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు 3 శాతం బడ్జెట్ ను కేటాయించారని,ఈ బడ్జెట్ బీసీలకు సరిపోదని అన్నారు.గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ బడ్జెట్ ప్రవేశ పెట్టడం పట్ల బీసీ నాయకులు చాలా ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రవేశ పెట్టిన మొత్తం బడ్జెట్ ను బీసీల అభివృద్ధికి ఖర్చు చేయడం లేదని వాపోయాడు.

## రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు అన్యాయం

ముస్తాబాద్ ప్రభాత వార్త:

శాసన సభలో ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో బీసీలకు 12511 కోట్లు కేటాయించడంపై బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి తీవ్ర ఆసంతృప్తి వ్యక్తం చేశాడు.తెలంగాణ రాష్ట్రములో బీసీల జనాభా 56 శాతం వుంటే,మొత్తం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు 3 శాతం బడ్జెట్ ను కేటాయించారని,ఈ బడ్జెట్ బీసీలకు సరిపోదని అన్నారు.గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ బడ్జెట్ ప్రవేశ పెట్టడం పట్ల బీసీ నాయకులు చాలా ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రవేశ పెట్టిన మొత్తం బడ్జెట్ ను బీసీల అభివృద్ధికి ఖర్చు చేయడం లేదని వాపోయాడు.

## ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవనికి తరలిన రైతులు,నేతలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నర్మెట గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం జరుగుతున్న సందర్భంగా తంగళ్ళపల్లి మండలం కస్బె కట్కూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యక్రమానికి తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నం లక్ష్మణ్,జూపల్లి రాజేశ్వర్ రావ్,పుట్ట భాను,కొత్త రవీందర్, స్థానిక నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు..

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

.తంగళ్లపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ శివారులోని ఓ ఫంక్షన్ హాల్ లో సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1975 76 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది.కుటుంబ సమేతంగా హాజరైన వీరికి నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. పదవ తరగతిలో తమకు ఎదురైన అనుభవాలను తోటి పూర్వ విద్యార్థులతో పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన బాపిరెడ్డి, ఎన్సిసి నారాయణ సార్లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గాజుల ప్రతాప్,అర్గం ప్రసాద్,బజ్జూరి పురుషోత్తం,తమ్మిశెట్టి ప్రసాద్,కరుణాల భద్రాచలం, పాసికంటి శంకర్, కొడిమ్యాల వేణుగోపాల్, దాసరి నాగేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
## రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త




: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమవుతుందని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ తెలిపారు. ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గంభరాపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి నర్సాగౌడ్ , వివిధ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల కు అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, కటకం మృత్యుంజయం, నాయకుడు తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

## సంజీవ్ నాయక్ ను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

మొర్రాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ మనువడు భూక్యా విశాంత్ ఇటీవలే ప్రమాదవశత్తు మరణించాడు.సంజీవ్ నాయక్,వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు,పార్టీ యూత్ నాయకుడు భూక్యా మధు,సోషల్ మీడియా వారియర్స్ పరిధిపేట వెంకటేష్ లు ఆదివారం పరామర్శించారు.

## నూతన ఆలయ కమిటీ ఎన్నిక.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి నూతన ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి నూతన అధ్యక్షులుగా రోకండ్ల విద్యాసాగర్ రావు,ఉపాధ్యక్షులుగా పెద్ద కుంటయ్య,కాసుగంటి రాజు, తూడి వేణుగోపాలరావు,ప్రధాన కార్యదర్శిగా వంగపల్లి పరశురాములు,సహాయ కార్యదర్శిలుగా వెన్నమనేని శ్రీనివాసరావు,మీసాల కృష్ణ కోశాధికారిగా తాండ్ర భీమ్రావు,ప్రచార కార్యదర్శిగా గోకులకొండ మెహర్ కృష్ణ,సలహాదారులుగా దొంతిని అంజన్ రావు,చెప్పాలా ఆంజనేయులు,గంధం నారాయణ,తుపాకుల సత్యనారాయణ,వేనమనేని రామ్ రావు,పెంట బాలయ్య,కోల దేవయ్య,మారవేణి మల్లేశం,కమిటీ సభ్యులుగా చేని రాజు,కోల హరీష్, కోల శంకర్,సూత్రం సత్యనారాయణ,పయ్యావుల వెంకటేష్,పల్లె శ్రీనివాస్,దరిపెల్లి శ్రీకాంత్,వల్లాల ప్రశాంత్,రూకండ్ల పెద్ద రాజేశ్వర రావు,బొంపెల్లి శ్రీనివాసరావు,కడపత్రి శ్రీనివాసరావు,జిందామ్ లక్ష్మీపతి,ఉత్తూరి శ్రీనివాస్,కోల రాజయ్య, మెరుపాల విజయ్,రాగుల అజయ్ లు నియామకమయ్యారు.అనంతరం నూతన కమిటీని సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్ కమిటీ సభ్యులందరిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పొన్నం సత్యనారాయణ,గొర్రె ఎల్లం, పొన్నం చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు..

## జాన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

నూతనకల్... మార్చి 22 ప్రభాతవార్త...

సిపిఐఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ పెద్దింటి జాన్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు లు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో సిపిఐఎం శాఖ కార్యదర్శి గజ్జల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జాన్ రెడ్డి సంతాప సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ నికార్సైన కమ్యూనిస్టు నాయకుడి గా ఆయన పార్టీకి యనలేని సేవలందించారని బాల్య దశలోనే పట్టిన పార్టీ జెండా చివరి వరకు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, శత్రువులు దాడిలను సైతం ఎదుర్కొని మరణించేవరకు పార్టీ బలోపేతం కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు కామ్రేడ్ తోట్ల మాల్సూర్,బిక్కి పుల్లయ్య కందాల మల్లారెడ్డి లకు సహచరునిగా పనిచేస్తూ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం తన వంతుగా కృషి చేశాడని కొనియాడారు ఆయన ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్ సర్పంచి అంజపెల్లి నరసమ్మ లక్ష్మయ్య, సిపిఐ ఎం నాయకులు కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు,,

# ఘనంగా జరిగిన అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ ఆధ్వర్యంలో “ఫెస్ట్“ వార్షికోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్**

**ఫెస్ట్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి**

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



పట్టణంలో శివవీధి జగిత్యాల అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ విద్యాలయంలో ఫెస్ట్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనుట విద్యార్థులకు తప్పనిసరని తద్వారా వారికి ఒత్తిడి నుండి ఉపశమనం లభించడమే కాకుండా విజయాల పట్ల ఆసక్తి పెరుగుతుందని డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ శాసనసభ్యులు జగిత్యాల అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డితో కలిసి జగిత్యాల లోని ఒక ప్రవేట్ వేడుక మందిరంలో “ఫిస్టా“ పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ శివవిధి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభం ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువల పట్ల శ్రద్ధ వహించాలని మరియు వాటిని అమలుపరిచే విధానాలను సైతం





విద్యార్థులకు తెలియజేయవలసిన అవసరం ఉన్నదని వారు గుర్తు చేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు పలు నైతిక విలువల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించడం చాలా గొప్ప విషయమని మరియు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న నరేందర్ రెడ్డి గారికి అభినందనలు అని తెలిపారు. విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్జ్వల భవిష్యత్తుకై ప్రత్యేక ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని, ఈ ప్రణాళికలను చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని వారు చెప్పారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో సైతం పై చేయి సాధించడం చాలా గొప్ప విషయమని వారు కొనియాడారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కృషిచేసి స్థిరపడాలని సూచించారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు మరి చేసిన నాటికలు ఆలోచింపచేసాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఘనంగా మల్లన్న స్వామి కల్యాణం. బోనాలు

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండల లోని మైతాపూర్ గ్రామము లోని యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో ని మల్లన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కళ్యాణం పెద్దయెత్తున గ్రామస్తులు మరియు యాదవ సంఘం కుల పెద్దలు సమక్షంలో స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు అనంతరం గ్రామంలోని మహిళలు పెద్దఎత్తున మల్లన్న స్వామి వారికి భోనలు యాదవ సంఘం వారు ప్రతి ఇంటి ఇంటికి ఒక్కరూ భోణము ఎత్తుకొని ఒక్క పొద్దు తోని మల్లన్న స్వామి వారికి ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు మల్లన్న సన్నిధిలో అగ్ని గుండం ఏర్పాటు చేసి ఈ అగ్ని గుండం ద్వారా భక్తులు అధిక సంఖ్యలో అగ్ని గుండం లో ఛాలా సంతోషంగా అటు ఇటు నడవడం ద్వారా సంతోషంతో భక్తులు హర్ష ద్వాణలు చేశారు కల్యాణం లో గ్రామస్తులు అందరికీ యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు స్వామి వారికి హను మాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం స్వామి వారికి హనుమాన్ భక్తులు అధ్వర్యంలో యాదవ సంఘం అధ్యక్షులు బుస గంగా మల్లయ్య గారు నివేదనం అన్నప్రసాధమూ నివేదించారు ఈకార్యక్రమంలో అధ్యక్షులు బుస గంగా మల్లయ్య సంగ మల్లయ్య వంగ మల్లయ్య నాగుల రాజేందర్ గంగుల చిన్న గంగారాం నాగుల గంగా య్య మహేష్ యాదవ సంఘం సభ్యులు గ్రామస్తులు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు

## మాజీ వార్డు సభ్యుని మాతృమూర్తి మృతి

**-పరామర్శించిన ఎమ్మెల్యే**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామానికి చెందిన మాజీ



వార్డు సభ్యులు చిత్తరి మల్లారెడ్డి మాతృమూర్తి లక్ష్మి మరణించగా, జగిత్యాల ఎమ్మెల్యేడాక్టర్ సంజయ్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆదివారం మల్లారెడ్డి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే, దివంగత లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మల్లారెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,వారికి ధైర్యం చెప్పారు.ఎమ్మెల్యే వెంట జాబితాపూర్ సర్పంచ్ మహేష్,మాజీ సర్పంచ్ అంకం సతీష్,బాల ముకుందం, ములసపు మహేష్,ఉప సర్పంచ్ లక్ష్మణ్, రాజాగౌడ్,ప్రసాద్, వినోద్,సూర్యప్రకాష్,మహేష్, ప్రభాకర్,స్థానిక నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటలు సాగు చేయాలి

**-మక్కల కొనుగోలు కు ప్రభుత్వం 5వేల కోట్ల కేటాయింపు**

**-కూరగాయల సాగు పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

**-డిమాండ్ ఉన్న పంటలను రైతులు సాగు చేయాలి**

**-ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ఉద్యానవన పంటలు సాగు చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ వారి ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో జగిత్యాల నియోజకవర్గం రైతులకు కూరగాయల చిరు సంచులను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గారు.అనంతరం సిద్దిపేట జిల్లా నర్మెట్ట లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఆయిల్ ఫామ్ కర్మాగారానికి వెళుతున్న రైతుల బస్ ను జెండా ఊపి ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ కూరగాయల సాగు పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.23వేల ఎకరాల్లో కూరగాయల సాగు కు ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తుంది అన్నారు.జగిత్యాల రైతు బజార్ లో నేడు పక్క జిల్లాల నుండి కూడా రైతులు దళారులు వస్తున్నారు.జగిత్యాల కు రైతు బజార్ ఒక బ్రాండ్ గా మారింది.సిద్దిపేట దగ్గర నర్మెట్ట లో ఆయిల్ ఫామ్ కర్మాగారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈరోజు ప్రారంభం కానుందిఒక ఎకరా వరకు నేడు రైతు భరోసా నిధులు విడుదల కానున్నాయి.రాష్ట్రంలో రైతు పక్షపాతి ప్రభుత్వం నడుస్తుంది.ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు టన్ను 21 వేల మద్దతు ధర లభిస్తుంది.ఇతర దేశాల నుండి లక్ష కోట్ల రూపాయల ఫామ్ ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నాం.జగిత్యాల లో35 వేల





ఎకరాల్లో మక్క జొన్న సాగు చేశారు.మక్కల కొనుగోలు కు ప్రభుత్వం 5వేల కోట్ల ను కేటాయించింది.దాదాపు 10వేల కోట్ల నష్టాల్లో మార్క్ ఫెడ్ ఉంది అన్నారు.రైతులు ఆలోచన చేయాలి.డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలి.కోతుల బెడద లేని ఆయిల్ ఫామ్ వైపు రైతులు మొగ్గు చూపాలి.నేను సైతం నా వ్యవసాయ భూమి లో ఆయిల్ ఫామ్ సాగు కు కృషి చేస్తా.జగిత్యాల పట్టణం లో 9కోట్ల తో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభం కానుంది.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కె. స్వాతి, ఉద్యాన విస్తరణ అధికారి అనిల్, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, రైతు నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, సమిండ్ల శ్రీనివాస్, రౌతు గంగాధర్, గోడిసెల గంగాధర్,బాల ముకుందం,మహేష్,నారాయణ రెడ్డి, సర్పంచులు మరియు రైతులు పాల్గొన్నారు.

# నర్మెట్టలో సీఎం కార్యక్రమం

**-ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం**

**-రైతు భరోసా నిధుల విడుదల**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

సిద్దిపేట జిల్లా నర్మెట్ట గ్రామంలో సాయంత్రం 3.30



గంటలకు గౌరవ ముఖ్యమంత్రి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి, యాసంగి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించారు. కొడిమ్యాల రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, స్థానిక సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి పాల్గొన్నారు. అలాగే రామకిష్టాపూర్ సర్పంచ్ ఎన్. మహేష్, తిర్మలాపూర్ సర్పంచ్ టి. అంజయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ కె. రాజేశ్, ఏఈఓలు రాజేష్, గ్రీష్మ, శ్రీలత, తేజస్విని తదితరులు హాజరయ్యారు. ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు కార్యక్రమాన్ని వీక్షించి ప్రభుత్వ చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో చవితి పర్వదినం ప్రత్యేక పూజలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**చింతకుంట వాడలో ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో చవితి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేకపల్లకి సేవ స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ కార్యక్రమం జరిగింది. బానువాసరే ఫాల్గుణ మాసం ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం నిర్వహించారు.ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని సూర్యునికి అంకితమైన పవిత్రమైన ప్రతి ఆదివారం రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని తెలిపారు. శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది.ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్,సహాయ కోశాధికారి గోపి, పెద్ది శ్రీనివాస్,చెన్నూరి శ్రీధర్, నాగేశ్వర్, సిరిపురం గోపి, అర్చకులు శ్రీహరి పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసింది...

### కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:



జమ్మికుంట, ఇల్లంతకుంట మండల శిక్షణ శిబిరంలో ముఖ్య కార్యకర్తలు పాల్గొన్న ఈ శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో బిజెపి పార్టీ అతిపెద్ద పార్టీగా ఏర్పడి క్రమశిక్షణ మరియు దేశభక్తితో గ్రామస్థాయిలో పనిచేస్తున్నటువంటి కార్యకర్తలకు పండిట్ దీన్ దయాల్ ఆశయాల మేరకు నరేంద్ర మోడీ కృషితో పథకాలు చిట్టచివరి ప్రజలకు చేరుతున్నాయని మరియు చేరే విధంగా మనందరం ప్రయత్నం



చేయాలని అప్పుడే దేశంలో పేదరికం పోతుందని వారు అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కృషితో ప్రతి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వాటిని కూడా ప్రజలకు తెలియజేసే విధంగా పనిచేయాలని అలాంటప్పుడే బిజెపి కార్యకర్తలుగా మనం ప్రజల్లో నిలుస్తామని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని నిన్న పెట్టిన బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకు అంతుచిక్కని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి మంత్రులకే అద్దం వారి పరిస్థితిలో ఉందని ప్రవీణ్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో రంగు భాస్కరాచారి, ముదిగంటి విద్యాసాగర్ రెడ్డి, పుప్పాల రఘు, ఆకుల రాజేందర్, కనుమల గణపతి, మండల అధ్యక్షులు కొలకాని రాజు, బైరెడ్డి వెంకటరమణారెడ్డి , సర్పంచులు పుప్పాల రాజారాం, కావడి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్ కుమార్ మరియు ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు, బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణానికి కోటి గోటి తలంబ్రాలు సమర్పించిన భక్తులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈనెల 27న జరగనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ వేడుక కోసం జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ కు చెందిన శ్రీరామదాసు భక్తమండలి సభ్యులు అత్యంత భక్తి శ్రద్ధలతో సిద్ధం చేసిన కోటి గోటి తలంబ్రాలను ఆదివారం ఆలయ అధికారులకు సమర్పించారు. గత పది సంవత్సరాలుగా భద్రాచలం, ఇల్లందకుంట ఆలయాలకు కోటి గోటి తలంబ్రాలను సమర్పించడం ఒక ఆనవాయితీగా వస్తుంది. ఈ తలంబ్రాల తయారి వెనుక ఎంతో విశిష్టత ఉంది. పూర్తిగా సేంద్రీయ పద్ధతిలో పలుమార్లు ప్రత్యేక పూజలు చేసి పండించిన వరి ధాన్యాన్ని ఇందుకు ఉపయోగిస్తారు. యంత్రాలను ఉపయోగించకుండా భక్తులు ఎంతో నియమనిష్టలతో స్వయంగా తమ గోటితో వరి ధాన్యాన్ని ఒలిచి బియ్యాన్ని సేకరిస్తారు. అందుకే వీటిని గోటి తలంబ్రాలు అని పిలుస్తారు. ఆదివారం ఇల్లందకుంట ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు సమక్షంలో ఆలయ వేద పండితులకు ఈ కోటి గోటి తలంబ్రాలను భక్త మండల సభ్యులు అధికారికంగా అందజేశారు. రామయ్య సేవలో తరలించడం తమ పూర్వజన్మ సుకృతం అని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామదాసు భక్త మండలి సభ్యులు తిరుపతి కిరణ్ రెడ్డి అంకిరెడ్డి రవి జైపాల్ వేణుసింగ్ రంగాచారి పద్మజ జ్యోతి పద్మ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



## జీవన్‌రెడ్డి కి సముచిత గౌరవం కల్పిస్తాంఅంబటి జోజిరెడ్డి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి తమ పార్టీలోకి వస్తే సముచిత గౌరవం కల్పిస్తామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి ప్రకటించారు. ఆదివారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ...జీవన్ రెడ్డితో తాను ఫోన్లో మాట్లాడినట్లు వెల్లడించారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి సేవలు రాష్ట్రానికి ఎంతో అవసరమని ఆయన కొనియాడారు. "జీవన్ రెడ్డికి ముఖ్యమంత్రి కావడానికి కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయి. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసే ఆయన వంటి నిబద్ధత కలిగిన నాయకులకు మా పార్టీ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి" అని స్పష్టం చేశారు. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే నేతలను సాదరంగా ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో జోజి రెడ్డి, జీవన్ రెడ్డి కి ఫోన్ చేసి తమ పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. తాను ఇంకా ఏమీ నిర్ణయం తీసుకోలేదని ఆలోచించి తెలుపుతానని ఆయన తెలిపినట్లు వివరించారు.

## కుల మతాలకతీతంగా అభివృద్ధి.....

### మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

కుల మత వర్గ భేదం లేకుండా కులమతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. ఆదివారం బెతెస్త ప్రార్థన మందిరం(చర్చి)లో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని ఫైర్ స్టేషన్ సమీపంలో గల బెతిస్తా ప్రార్థన మందిరంలోని ప్రత్యేక ప్రార్థనకు చర్చి పాస్టర్ అశోక్



చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)ని ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ ప్రముఖ పాస్టర్ అశోక్ నాకు చిన్ననాటి మిత్రుడని వారు దేవునికి చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. మా పాలకవర్గం రాజకీయపార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా ముందుండే వ్యక్తిని నేనని మున్సిపల్ చైర్మన్ గా మీకు ఏ సమస్య ఉన్న ఒక సోదరుడిగా ముందుంటానని అన్నారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుక వస్తే సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాతకాల మోనిక అనిల్, కుతాటి తిరుపతి, మంద రాధ, మంద రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న ప్రభుత్వం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచకుండా ప్రభుత్వాలు శ్రమ దోపిడి చేస్తున్నాయని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో సిఐటియు కార్యాలయంలో సంఘ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్టుగా పంచాయతీ కార్మికులక్ కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ కార్మికులకు ఇచ్చిన హామీని ఇప్పటికి రెండు సంవత్సరాల కాలం పూర్తయినా ప్రభుత్వం పంచాయతీ కార్మికుల యొక్క ఏ ఒక్క సమస్యను నెరవేర్చకుండా, పంచాయతీలే, పాలకవర్గాలే వేతనాలు చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాచర్ల మల్లేశం, రవీందర్ రావు, కాప్పాక శంకర్, వడ్లూరి లక్ష్మినారాయణ, ఆకునూరి సుధాకర్, చొప్పదండి బిక్షపతి, శనిగరపు కొమురయ్య, కొయ్యడ సమ్మయ్య, మొలుగురి ప్రేమ్ కుమార్, బండ కవిత, కొత్తూరు మల్లయ్య, బండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త



## ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధి రూ. 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం..

### వెల్ది సర్పంచ్ పెంచాల కిషన్ రావు

మానకొండూర్, ప్రభాతవార్త:

ప్రజల సహకారంతోనే అన్ని రంగాలలో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని మానకొండూరు మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు, వెల్ది గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని వెల్ది గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా



రూ.10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, పాలకవర్గంతో కలిసి భూమి పూజ చేపట్టారు. ముందుగా వేద పండితులు భాష్యం సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ రావు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్రామ అభివృద్ధి కోసం ప్రతిక్షణం పాటుపడతామన్నారు. గ్రా మ వార్డు సభ్యులు సంభోజి జోత్స్న, బొబ్బిలి రాజశేఖర్, రుద్రవరం స్వరూప, దేవాలయ చైర్మన్ విశ్వనాథ చారి, మాజీ ఎంపీటీసీలు నూతి శ్రీనివాస్, కోల లక్ష్మీ ్మ వీరేశం, రుద్రవరం పద్మ ప్రభాకర్, నాయకులు ననుమల బాపూరావు, వెల్ది గంగారం, పోలు శ్రీనివాస్, ఎడ్ల కనక రెడ్డి, మడ్డి పరశురాములు, ప్రవీణ్ రాకేష్, వెంకటేష్, నాగరాజు జి పి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో నైతిక విలువలపై అవగాహన సదస్సు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలను అలవరచుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో సుపథం సంస్థతో కలిసి నిర్వహించిన వ్యక్తిత్వ వికాసం నైతిక విలువల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు శ్రీమతి శ్రీదేవి, డాక్టర్ సంగీత రెడ్డి, డాక్టర్ వనజా నరేందర్ రెడ్డి, యోగా గురువు లక్ష్మణ్, సంస్కృత అధ్యాపకురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన అత్యంత అవసరమని, తరగతి గదిలో నేర్చుకున్న విలువలను ప్రతిరోజూ ఆచరణలో పెట్టాలని సూచించారు. ఇందుకోసం ఈ విద్యాసంవత్సరం నుంచి భగవద్గీత శ్లోకాల పఠనం, సంగీతం, సంస్కృత శిక్షణను నిపుణుల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసానికి పునాది వంటివని, విద్యార్థులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపుతో పాటు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని పేర్కొన్నారు. 4వ నుంచి 8వ తరగతి విద్యార్థులకు ప్రతి ఆదివారం మే 15 వరకు ఈ శిక్షణ కార్యక్రమాలు కొనసాగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కీడుసోకిందని ఊరుడిచిపెట్టి ఆరుబయట వంట వార్పులు..

## 2నెలల్లో 25మంది మృతి...

## బెంబేలెత్తిపోతున్న గ్రామస్థులు..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం ఎల్లలుదాటి చంద్ర మండలంపై నివాసం ఏర్పర్చుకుంటున్న ఈరోజుల్లో ఇంక మూడ నమ్మకాలు గ్రామాలలో పల్లె ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. దురదృష్టవశాత్తు గడించిన రెండు మాసాలలో ఆ గ్రామంలో 25మంది చిన్న, పెద్ద అనే వయస్సు తేడా లేకుండా మృత్యువాత పడడంతో బెంబేలెత్తిపోయిన ఆ పల్లెప్రజలు వేద పండితులు చెప్పారని కీడు సోకిందని ఊరు విడిచిపెట్టి బయటకు వెళ్ళిపోయిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం గంద్రపల్లి గ్రామంలో వెలుగుచూసింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గంద్రపల్లి గ్రామంలో సుమారు 200పై చిలుకు వ్యవసాయ కుటుంబాలు జీవిస్తుంటాయి. ఆ గ్రామాన్ని విధి పగపట్టినట్లుగా చిన్న, పెద్ద వయస్సు తేడా లేకుండా నలుగురు, ఐదుగురు వాహనాల ప్రమాదంలో మృతి చెందగా మరో ఐదుగురు గుండెపోటుతో చనిపోయారు. ఇంకొందరు పలు రకాల అనారోగ్య కారణాల వల్ల 25 మంది పై చిలుకు ఒకరి తర్వాత ఒకరి ఇంట్లో కర్మకాండలు పూర్తి కాకుండానే మరొకరు మృత్యువాత పడడంతో గ్రామస్థులు తీవ్ర భయభ్రాంతులకు గురైపోయారు. జరుగుతున్న సంఘటనలపై గ్రామస్థులు వేద పండితులను సంప్రదించగా.. గంద్రపల్లి గ్రామానికి కీడు సోకిందని ఒక రోజు ఊరిలోని ప్రజలందరూ సూర్యోదయానికి ముందు స్నానాలు, జపాలు ఏమి చేయకుండానే ఇల్లు, వాకిళ్ల ఊడ్చి చల్లకుండానే గ్రామస్థులంతా పశువులు, గొర్రెలు, మేకలు మనుషులంతా కనుచూపు మేరలో ఊరు కనిపించకుండా ఊరు బయటకు వెళ్ళి వంట వార్పులు చేసుకొని అక్కడనే భోజనాలు చేసి సూర్యాస్తమయం పూర్తయిన తర్వాత ఊరులో అడుగుపెట్టాలని పండితులు చెప్పడంతో ఆదివారం రాత్రి 34 గంటల లోపే తనుగుల మానేరు పరివాహక ప్రాంతానికి వెళ్లి అక్కడనే మేకలు, గొర్రెలు, కోళ్లను కోసుకొని క్షుద్ర దేవతలకు బలిహారాలు ఇచ్చి వంటలు చేసుకొని తిన్నాక రాత్రి పొద్దుపోయాక గ్రామంలో అడుగుపెట్టారు. గ్రామంలో ఒక రోజు ముందే గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్, గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామంలో డప్పు చాటింపు చేసి ఊరు వదిలి వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటన కరీంనగర్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.





# హుజూరాబాద్ వార్త



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కొత్త గట్టు సదానందం మంగిలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు వారి పాప అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడం



జరిగింది వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వికలాంగులకు జైపూర్ ఫుట్, వయోవృద్ధులు లకు వీల్ చైర్ లను అందిస్తున్నాము నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ఉచిత కంటి వైద్య శిబిరాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నాము తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలలో పది సంవత్సరాల నుండి నిర్విరామంగా పని చేస్తున్నాము. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నతమైన ఉద్యోగం చేస్తూ జన్మించిన గడ్డపైన సేవ చేయడం పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత శివాలయం గుడి చైర్మన్ పల్లె బోయిన రాజ్ కుమా ర్ యాదవ్ అందె కుమార్ జీడి వెంకటస్వామి మారముల్ల సోను బూర ప్రభాకర్ తిదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి - 2026 ఉగాది సేవ పురస్కారం అవార్డు అందుకున్న పద్మ

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

హైదరాబాద్ ఎల్బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్ లో జరిగిన పద్మశాలి – 2026 ఉగాది పురస్కారాల సేవా అవార్డును కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంకు చెందిన కందికట్ల పద్మకు ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ అందజేశారు. హైదరాబాద్ లో




రెండు రోజుల పాటు తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ చేనేత ఐక్యత వేదిక, రాష్ట్ర పద్మశాలి సంఘం సంయుక్తంగా నిర్వహించిన పద్మశాలి టెక్స్‌టైల్ ఎక్స్పో 2026 ఉగాది పురస్కారాల అవార్డుల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టైలరింగ్ ట్రైనింగ్ మహిళలకు ఇవ్వడం కంప్యూటర్ ఫోటో ఎంబ్రాయిడింగ్ ద్వారా పర్యావరణానికి కాపాడేందుకు కాటన్ బ్యాగులు తయారు చేయడం, స్క్రీన్ ప్రింటింగ్ వేయడం, వేలాది మందికి ఉపాధి కల్పించినందుకు గాను ఉగాది పురస్కారం – 2026 లో భాగంగా పద్మశాలి అవార్డు ప్రధానం చేశారు. పలు సేవా రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్ర స్థాయి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కందికట్ల పద్మ మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి కృషి చేసిన చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాకటి రాజ్ కుమార్, ఇప్పనప్పలి రమేష్, మార్తా రమేష్, గంగా మల్లేశం, సిరిసిల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ వీడియోలను తీవ్రంగా ఖండిస్తున్నా: తక్కల్లపల్లి సత్యనారాయణ రావు..

**కమలాపూర్: ప్రభాతవార్త.**

హుజురాబాద్ నియోజకవర్గంలో కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, మాటలను వక్రీకరించి, తను మాట్లాడని మాటలను పార్లమెంటరీ లాంగ్వేజ్‌లో మాట్లాడినట్టు చూపిస్తూ ఫేక్ వీడియోలు తయారు చేసి ప్రచారం చేస్తున్నారు. ఇది పూర్తిగా దురుద్దేశపూర్వక చర్య అని సత్యనారాయణరావు అన్నాడు. సత్యనారాయణ రావు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి మార్ఫింగ్ వీడియోలను సృష్టించి వ్యక్తిగతంగా నన్ను దూషించడం, ఇమేజ్‌ను దెబ్బతీయడం చాలా తప్పు అని చెప్పాడు."కౌశిక్ రెడ్డితో మాకు ఎలాంటి విభేదాలు లేవు. మా నాయకుడు కేసీఆర్, అలాగే హుజురాబాద్ యువ నాయకుడు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో రాబోయే రోజుల్లో మా నియోజకవర్గంలో అన్ని స్థానాలను గెలుచుకొని మా పార్టీ బలం ఏమిటో చూపిస్తాం" అని తక్కల్లపల్లి సత్యనారాయణ రావు అన్నారు."ఇలాంటి తప్పుడు ప్రచారాలు, ఫేక్ ఆడియోలు, వీడియోలు ఎంత



చేసినా మేము వెనక్కి తగ్గం. రెట్టింపు ఉత్సాహంతో ప్రజల కోసం పని చేస్తాం. తన మీద ఫేక్ వీడియోలు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. వెంటనే ఆ వీడియోలను తొలగించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అందరూ ముందుకు నడుస్తామని తక్కల్లపల్లి సత్యనారాయణ రావు తెలిపారు.

## రాష్ట్ర మాజీ ఫిషరీస్ చైర్మన్ కు మండలి డిప్యూటీ చైర్మన్ పరామర్శ.

**వీణ వంక, ప్రభాతవార్త:**

వీణ వంక మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర మాజీ ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్ తల్లి పిట్టల వీరమ్మ గత 13 రోజుల క్రితం మరణించింది.



మరణ సమాచారమందుకొన్న మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ తోపాటు కరీంనగర్ జిల్లా సహకార బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు పింగళి రమేష్ ఆదివారం వీణవంక మండల లములో నీ రవీందర్ ఇంటికి చేరుకొని స్వర్గీయ వీరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మృతికి గల కారణాలు తెలుసుకొని,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వీణ వంక మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్, బేతిగల్ సర్పంచ్ సారమ్మ సారయ్య లతో పాటు ఉన్నారు

## ఘనంగా నేత్రదాత రావికంటి అనసూర్య సంస్మరణ సభ...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

నేత్రదాత రావికంటి అనసూర్య సంస్మరణ సభను జమ్మికుంట పట్టణంలోని కోరపెల్లి రోడ్ లో గ వారి నివాసంలో ఆదివారం కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేత్ర దాతకు నివాళులు అర్పించి ఆమె కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. రావికంటి అనసూర్య 832026. రోజున వృద్ధాప్యంతో మరణించగా వారి నేత్రాలను దానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. నేత్రదాత నివాసములో రావికంటి అనసూయ సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం.నరహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ,గర్రెపల్లి వెంకటేశ్వర్లు (డీలర్)నేత్ర అవయవ శరీర దానాలపై సభకు వచ్చిన బంధుమిత్రులకు అందరికీ అవగాహన కల్పించారు. కుమారులు రావికంటి కృష్ణమూర్తి, రవీందర్, వెంకటేశ్వర్లు, కూతుర్లు తాటి పెల్లి అండాలు, భూపతి పద్మ కుటుంబ సభ్యులకు జ్ఞాపికలను అందజేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు,ముస్త్యాల జగదీశ్వర్,చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్, బచ్చు వీరలింగం, వంగల రమేష్ యోగా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ గ్రామాన రామోత్సవాలు

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హిందువుల ఆరాధ్య భగవంతుడైన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకలను పురస్కరించుకొని ఏప్రిల్ రెండు వరకు గ్రామ గ్రామాన రామోత్సవాలు నిర్వహిస్తామని విశ్వహిందూ పరిషత్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు కంకణాల రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామంలో వి.హెచ్.పి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకొని ప్రతి గ్రామంలో రామోత్సవాలు జరపాలని ఆయన అన్నారు. ప్రతి ఇంటిపై కాషాయ ధ్వజం ఎగిరేలా లక్ష్యం




పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశానికి విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన చంద్రయ్య, సహ కార్యదర్శి కాశిరెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారి గోసికొండ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద బిడ్డల ఆకలిపై గరికపాటి అహంకారపు వ్యాఖ్యలు సరికాదు

### -సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

### డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పేద బిడ్డల ఆకలిపై గరికపాటి అహంకారపు వ్యాఖ్యలు సరికాదని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల ఆకలి తీర్చే మధ్యాహ్న భోజనం పథకంపై ఆధ్యాత్మిక ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పేద విద్యార్థులు కేవలం అన్నం కోసమే బడికి వస్తున్నారని, ఇది వారిని సోమరులుగా మారుస్తుందన్న అర్థం వచ్చేలా మాట్లాడటం అక్షర అహంకారమేనని మండిపడ్డారు. ప్రవచనాల వేదికల మీద నీతులు చెప్పే గరికపాటికి క్షేత్రస్థాయిలో పేదరికం అంటే ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. వేలాది మంది పేద, దళిత, గిరిజన బిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం ధర్మం అనిపించుకోదని హితవు పలికారు. మధ్యాహ్న భోజనం అనేది కేవలం అన్నం పెట్టే కార్యక్రమం కాదని, అది విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కల్పిస్తున్న ఒక గొప్ప సామాజిక భరోసా అని స్పష్టం చేశారు. ఈ పథకం వల్లనే ప్రభుత్వ బడుల్లో హాజరు శాతం పెరిగి, అక్షరాస్యత రేటు మెరుగుపడిందని గుర్తు చేశారు. ఆధ్యాత్మికతను కుల, వర్గ అహంకారంతో ముడిపెట్టి మాట్లాడటం సమాజానికి చేటు కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన ఆహార హక్కు (రైట్ టు ఫుడ్) ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, దీన్ని ఉచితం అని ముద్ర వేసి పేదలను కించపరచడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. గరికపాటి తన మాటలను వెనక్కి తీసుకుని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ హెచ్చరించారు.

## ప్రజా నాయకునికి పట్టాభిషేకం

### ప్రభుత్వ విప్‌గా చింతకుంట బాధ్యతలు

### విశ్వాసానికి దక్కిన పురస్కారం విప్

### తెలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్

**జూలపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి నియోజకవర్గ ఆశాజ్యోతి,జనహృదయ విజేత చింతకుంట విజయరమణా రావు తెలంగాణ ప్రభుత్వ విప్ వంటి అత్యున్నత పదవిని అధిష్ఠించడం నియోజకవర్గ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం అని తెలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ కొనియాడారు.నిరంతరం ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ,అభివృద్ధిని గడపగడపకూ చేరవేస్తున్న వారి నిరుపమాన సేవలకు ఈ పదవి దక్కిన సముచిత గౌరవం అని ప్రశంసించారు.ఈ అపూర్వ సందర్భాన్ని పురస్కరించుకొని నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి,తెలుకుంట గ్రామ సర్పంచ్ నాంపెల్లి సంపత్ కుమార్,పాలకవర్గ సభ్యులు,గ్రామ ప్రజలతో కలిసి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ప్రజా నాయకుడికి శాలువా



కప్పి,పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలియజేస్తూ,ఆయన నాయకత్వంలో నియోజకవర్గం మరింత ప్రగతి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు.తనదైన ముద్రతో అసెంబ్లీలో ప్రజా గళాన్ని వినిపిస్తున్న విజయరమణా రావు,ప్రభుత్వ విప్ హోదాలో రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి ఖ్యాతిని చాటుతారని గ్రామస్తులు కొనియాడారు. నిరాడంబరతకు, అంకితభావానికి మారుపేరుగా నిలిచే తమ ప్రియతమ నాయకుడికి దక్కిన ఈ గౌరవం పట్ల తెలుకుంట గ్రామ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# 41వ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

### ప్రధాన నాలా పునర్నిర్మాణంపై

### మేయర్‌కు సూర్య వినతి

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** నగర పాలక సంస్థ పరిధిలోని 41వ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా ప్రధాన నాలాను పునర్నిర్మించాలని సీపీఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య మేయర్ మహంకాళి స్వామిని కోరారు. రాబోయే బడ్జెట్‌లో డివిజన్ అవసరాలకు తగిన నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.డివిజన్‌లో సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల మేర విస్తరించిన ప్రధాన నాలా ఇండ్ల మధ్యగా ప్రవహిస్తోందని సూర్య తెలిపారు. నాలా తరచూ మూసుకుపోవడం వల్ల దుర్వాసన వ్యాపించి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన కార్యక్రమాల్లో నాలా శుభ్రతకు అవకాశం లేకపోవడంతో, వెంటనే శానిటేషన్ విభాగం ద్వారా శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని కోరారు.మూడున్నర దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ నాలా పలు చోట్ల దెబ్బతిన్నదని, ముఖ్యంగా మలుపుల వద్ద పాడై సమీప ఇళ్ల పునాదులకు ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల పాత నాలాను పూర్తిగా తొలగించి కొత్తగా నిర్మించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే ప్రధాన నాలాకు అనుసంధానంగా చిన్న కాలువలు, డ్రైనేజీల నిర్మాణం కూడా చేపట్టాలని కోరారు.డివిజన్‌లో ఖాళీ స్థలం ఉండటంతో, అక్కడ 150-200 కుటుంబాలకు ఉపయోగపడేలా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని మేయర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ అంశాలపై మేయర్ మహంకాళి స్వామి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే డివిజన్‌ను సందర్శించి పరిస్థితులను సమీక్షి స్తానని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే పనులను దశలవారీగా అమలు చేస్తామని హామీ

## అసెంబ్లీ ముట్టడికి పిలుపు

### బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ మార్చి 23న నిర్వహించ చనున్న అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 420 హామీలలో ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాలేదని, ముఖ్యంగా రైతులకు రుణమాఫీ, ప్రతి మహిళకు రూ. 2500 ఆర్థిక



సహాయం, గ్యాస్ సబ్సిడీ వంటి ముఖ్య హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు.దొంగ హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో కూడా రైతులు, విద్య, వైద్య రంగాలకు అన్యాయం చేసిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు బీజేపీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిందని తెలిపారు.అసెంబ్లీ ముట్టడిలో సుల్తానాబాద్ మండలం నుండి బీజేపీ సీనియర్ నాయకులు, మండల కార్యవర్గ సభ్యులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### మహా శోభ యాత్రను

### విజయవంతం చేయాలి: శాతల్ల కుమార్

**ఓదెల, ప్రభాతవార్త:** శ్రీరామ నవమి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మార్చి 27న సాయంత్రం 4: గంటలకు స్థలం కంచర బావి శ్రీ రామ నవమి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులతో భారీ శోభయాత్రా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ శ్రీ శ్రీ బాల యోగి కృష్ణ మహారాజ్ (శ్రీ



లింగేశ్వరా ఆశ్రమ వ్యవస్థపకుడు మల్లారం ఇందురు జిల్లా ) సినీ నటి కరేట్ కళ్యాణి (హిందూ శివంగి శ్రీ అధిబాట్ల కలపీటం వ్యవస్థపక అధ్యక్షురాలు ప్రముఖ సినీ నటి) పాల్గొంటారు కావున ఓదెల మండల కేంద్రం నుండి అధిక సంఖ్యలో హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని హిందూ వాహిని మండల అధ్యక్షులు కుమారి పిలుపునిచ్చారు

## పెద్దపల్లి వార్త

## మానవత్వం చాటుకున్న అడ్డూరి సంతోష్

### -పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత మానవత్వం చాటుకున్నాడు అడ్డూరి సంతోష్ అనే వ్యక్తి. ఆదివారం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ మంథని రహదారిపై 32 వేల రూపాయల విలువైన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారు. ఆ దారిలో వెళ్తున్న అడ్డూరి సంతోష్‌కు సదరు ఫోన్ దొరకగా, బాధితుడు శ్రీనివాస్ చేసిన ఫోన్ కాల్‌కు అడ్డూరి సంతోష్ సానుకూలంగా స్పందించారు. ఫోన్ తన వద్ద సురక్షితంగా ఉందని తెలిపి శ్రీనివాస్ అక్కడికి చేరుకోగానే మొబైల్ ఫోన్ తిరిగి ఇచ్చి నిజాయితీ చాటుకున్నారు. ఈ కాలంలో ఇలాంటి సంఘటనలు అరుదని పేర్కొంటూ అడ్డూరి సంతోష్‌ను స్థానికులు అభినందించారు. తన ఖరీదైన ఫోన్ తిరిగి ఇచ్చినందుకు శ్రీనివాస్ అడ్డూరి సంతోష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ సవరణ పనులు వేగం

### -కొత్త కరెంట్ పోల్స్ ఏర్పాటు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామం ఎస్సీ కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు జోరుగా కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "99 రోజుల ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా ఈ పనులను గ్రామ సర్పంచ్ బోయిని లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.గ్రామంలో విద్యుత్ సరఫరాను మెరుగుపర్చే లక్ష్యంతో కిందికి వేలాడుతున్న లూజ్ విద్యుత్ వైర్లను సవరించడం, పాతబడిన,ప్రమాదకరంగా మారిన లైన్లను మార్చడం, అలాగే కొత్త కరెంట్ పోల్స్ ఏర్పాటు చేసే పనులు చేపట్టారు. ఈ చర్యల ద్వారా గ్రామ ప్రజలకు నిరంతర,సురక్షిత విద్యుత్ సరఫరా అందించడమే ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.ఈ పనుల పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, విద్యుత్ సమస్యలు తగ్గడంతో పాటు భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగడం వల్ల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని లావణ్య శ్రీనివాస్, ఉప సర్పంచ్ మమత వేణు, వార్డు సభ్యులు, విద్యుత్ శాఖ సిబ్బంది, లైన్మెన్ ఐలయ్య, ఏఎల్ఎం పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో

## వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** సుల్తానాబాద్ స్వర్ణకారుల సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ పుష్పలత అన్నయ్య గౌడ్‌ను ఆదివారం వారి నివాసంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఆమెకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధికి ఆమె సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్, సత్తయ్య, ఈశ్వర చారి, ప్రభాకర్, కాసర్ల రాజమౌళి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# యువత సన్మార్గంలో ప్రయాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

**చొప్పదండి ప్రభాతవార్త:**

యువత సన్మార్గంలో ప్రయాణిస్తే ఉజ్వల భవిష్యత్తు తప్పకుండా సిద్ధిస్తుందని చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్ అన్నారు ఈ మేరకు చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా పోలీస్ క్రికెట్ మ్యాచ్ ను ఆయన ప్రారంభించి యువతను ఉద్దేశించి మాట్లాడారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడిచి బావి భారత పౌరులు ఎదగాలని అన్నారు. ఈ మేరకు హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో చొప్పదండి



పోలీస్ వర్సెస్ పాత్రికేయుల స్నేహపూర్వక క్రికెట్ పోటీ నిర్వహించారు. ఈ పోటీలో పాత్రికేయులు గెలుపొందారు. గెలుపొందిన పాత్రికేయుల టీంకు కు సిఐ ప్రదీప్ కుమార్,ఎస్ఐ నరేష్ రెడ్డిలు బహుమతి ప్రధానం



చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక వ్యాయామం, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలపై దృష్టి పెట్టి క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు.క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో మానసిక ప్రశాంత కలుగుతుందని విధి నిర్వహణలో నిత్యం ఒత్తిడిని ఎదుర్కొనే పోలీసులు, పాత్రికేయులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంత పొందుతారని పేర్కొన్నారు పోలీసులు శాంతి భద్రతల కోసం నిరంతరం కృషి చేస్తారని అలాగే పాత్రికేయులు కూడా సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు తమ కలముతో తమ వంతు నిరంతరము కృషి చేస్తారని సమాజ చైతన్యంలో వారి పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పాత్రికేయులు నిలుస్తారని వారి సేవలను కొనియాడారు ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు వేంసాని రవీందర్ యాదవ్ మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహపూరిత వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా సీఐ ప్రదీప్ కుమార్ ఎస్ఐ నరేష్ రెడ్డి లను పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ వైస్ చైర్పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్ గుర్రం రాజేందర్ రెడ్డి, కనుమల్ల రాజశేఖర్, ఒలగొత్తుల సురేష్, ముద్దని రాజేశ్వరి తిరుపతి, మరిమడ్ల రాజు రెడ్డి, పోలీస్ సిబ్బంది, పాత్రికేయులు పాల్గొన్నారు.

# రామకోటి పుస్తకాలకు భక్తుల నుండి విశేష స్పందన

**చొప్పదండి ప్రభాతవార్త:**

రామకోటి రాసేందుకు భక్తుల నుండి విశేష స్పందన లభిస్తుందని రామకోటి రాత పుస్తకాల నిర్వహణ కన్వీనర్ చీకట్ల లచ్చయ్య తెలిపారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో ఆయన మంచిర్యాల్ జిల్లా వాస్తవ్యులు ఆదిపరాశక్తి భువనేశ్వరి మాత దేవాలయ చైర్మన్ వంగల దయానంద్ వర్మాపు రాజలింగం గారికి మణికంఠ ఆలయ చైర్మన్ పొన్నాల రాజేష్ ద్వారా 100 రామకోటి పుస్తకాలను అందజేసి మాట్లాడారు ఇప్పటివరకు తన ఆధ్వర్యంలో 1100 కు పైగా పుస్తకాలను



భక్తులకు అందించాలని పేర్కొన్నారు కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు మంచిర్యాల్ జిల్లాలోని పలువురు భక్తులు భక్తి భావంతో రామకోటిని రాస్తున్నారని పేర్కొన్నారు వారికి రాములవారి కరుణ కటాక్షాలు కలిగి ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు మరికొందరు భక్తులు రామకోటి రాసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు వారికి కావలసిన రామకోటి పుస్తకాలను సమకూరుస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు జ్ఞాన సరస్వతి సేవాదళ్ బృంద నాయకులు దండే రమాదేవి రవీందర్ ఆటపాట విన్నర్ గాయకులు గడ్డం రమేష్ పెంచికల రమాదేవి చిలుకనూరి భాగ్యలక్ష్మి పుష్ప హనుమండ్ల భారతి కుక్కల నారాయణ ఇజ్జగిరి కరుణాకర్ శనిగారపు మహేష్ రవీందర్ రామసుబ్బయ్య పలువురు భక్తులు పాల్గొన్నారు

## అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

**తల్లాడ, మార్చి 22, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం పరాభవ నామ సంవత్సరం సందర్భంగా బడ్జెట్ రూపొందించడంలో ప్రజలకు పరాభవమే మిగిలిందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ తిరోగమ దిశలో ఉందని, అన్ని రంగాలను కూడా పూర్తిగా విస్మరించి, మోసాలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టుకు పది వేల కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్‌లో ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ. 300 కోట్లు కావాల్సి ఉండగా రూ. 30 కోట్లే కేటాయించిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఆరు హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి, ఆ ఫైల్‌నే గల్లంతు చేశారని ఆరోపించారు. ఫించన్ రెండు నుండి నాలుగు వేలకు పెంచుతామని చెప్పి బడ్జెట్‌లో కేటాయించలేదని, గత ప్రభుత్వ హయాంలో పల్లె ప్రకృతి వనాలను అందంగా తీర్చిదిద్దగా వాటిని పట్టించుకోవడం లేదని గత ప్రభుత్వం పంచాయితీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం కోసం ట్రాక్టర్లు కొనుగోలు చేయగా వాటి ఇన్సూరెన్స్ కూడా చెల్లించే పరిస్థితిలో లేదని ధ్వజమెత్తారు. ఉద్యోగులకు, పెన్షనర్లకు కూడా వేతన సవరణ చేయకుండా విస్మరిస్తుందని, మూడు సార్లు రైతు బంధు ఎగ్గొటారని, రైతుభీమా గాలికొదిలేశారని, గత ప్రభుత్వ హయాంలో రైతు చనిపోతే వారి ఖాతాల్లో వారం రోజుల్లో డబ్బులు జమ అయ్యేవని గుర్తు చేశారు. నిరుద్యోగులకు నెలకు రూ. 4 వేల భృతి కల్పిస్తామని రెండు సంవత్సరాలు దాటిందని, ఒకొక్క నిరుద్యోగికి ఈ రాష్ట్ర ప్రభుత్వం లక్షా ఇరవై వేల రూపాయలు బాకీ ఉందని గుర్తు చేశారు. అన్ని రంగాల్లో సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, గత ప్రభుత్వ హయాంలో పనులను పూర్తి చేసి ప్రారంభిస్తున్నారే తప్పా నేటి వరకు ఏ ప్రాజెక్టుకు కూడా శ్రీకారం చుట్టలేదన్నారు.

## నేడు వీరబ్రహ్మేంద్రస్వామి ఉచిత నాటక ప్రదర్శన....

**రామడుగు ప్రభాతవార్త :**

రామడుగు లో సోమవారం నాడు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర ఉచిత నాటక ప్రదర్శన ను స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ రాత్రి 8.00గంటలకు నిర్వహించడం జరుగుతుందని నాటక కళా మండలి, విశ్వ బ్రాహ్మణసంగం సభ్యులు తెలిపారు.. ఈ నాటకం గత 72సంవత్సరాలనుండి నిర్వహిస్తున్నామని ఆధ్యాత్మిక సంపత్తిని వెదజల్లే ఇట్టి నాటకాన్ని భక్తులు తిలకించగలరని తెలిపారు..

## సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం..

**. రామడుగు ప్రభాతవార్త :**



రామడుగు మండలం లోని దేశ రాజుపల్లి గ్రామంలో రజక సంఘం భవనం వద్ద నుండి గోకుల్ నగర్ వరకు ఐదు లక్షలతో సిమెంట్ రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ ఎల్కపెల్లి దేవమ్మలచ్చయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఎం డి. హైదర్ వార్డు సభ్యులు పాల్గొన్నారు..

# చొప్పదండి వార్త




## తెలంగాణలో బిజెపి అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పనిచేయాలి



**మల్యాల/ ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి తీసుక రావడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పార్టీ బలోపేతం కి ఇప్పటినుండే కలిసికట్టుగా పనిచేయాలని కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు, ఆదివారం మల్యాల మండలం ముత్యంపేటలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆయన పాల్గొన్నారు,ఈ సందర్భంగా, రాష్ట్ర పార్టీ ఇచ్చిన ఏడు అంశాలపై మధుకర్ వాసుదేవ రెడ్డి లక్ష్మీనారాయణ మల్లేశం నరేష్ కృష్ణారెడ్డి లు. పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు, కార్యక్రమంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, బిజెపి అధ్యక్షుడు మల్లేశం. జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. గుండేటి గంగారం, సర్పంచులు సంకుర్తి తిరుపతి. గడ్డం నడిపి మల్లేశం. చీకట్ల లత. జనగాం రాములు, వెంకటస్వామి. బోట్ల ప్రసాద్. సంఘని రవి. కటకం లత. అవుదుర్తి రమ. వీరబత్తిని లత. పొన్నం సాయికుమార్. బొమ్మన పరమేష్. రాజశేఖర్. కోను శ్రీనివాస్. గడ్డం నాగరాజ్. పొన్గంటి రమేష్. బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు



**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోని గుట్టపై స్వయంగా వెలిసిన లక్ష్మి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మేరకు వేద పండితులు పంచాంగ పుస్తక కర్త శ్రీ శ్రీ శ్రీ జగన్నాథం విష్ణువర్ధన చార్యుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు పండితులు బైరి కృష్ణమూర్తి బైరి శ్రీకర్ కూర్మాచలం శ్రీనివాసచార్యులు సింహాచలం మురళీధరచార్యులు కూర్మాచలం రత్నాకర చార్యులు అమ్మవారు లకు వేద పండితుల ఆదేశాలతో కళ్యాణ మహోత్సవాలను నిర్వహించారు చొప్పదండి మండలం తో పాటు పలు గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు అయినారు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అర్చకులు ఆలయ నిర్వహణ కమిటీ గ్రామస్తులు ప్రత్యేక చర్యలను తీసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగాల ఆనందు గ్రామ పాలకవర్గం పాల్గొన్నారు సోమవారం జాతర మహోత్సవం ఉంటుందని తెలిపారు

# ప్రతి ఒక్కరికి ఆత్మ రక్షణ విద్యలో శిక్షణ అవసరం

### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరికి, ప్రధానంగా మహిళలకు ఆత్మ రక్షణ విద్యలో శిక్షణ అవసరమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడలోని మహాలింగేశ్వర గార్డెన్‌లో ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ 35వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కరాటే వంటి ఆత్మరక్షణ విద్య నేర్చుకోవడం వల్ల ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. కరాటే కేవలం పోరాట విద్య మాత్రమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, ఏకాగ్రతను పెంచి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహద పడుతుందని వారు తెలిపారు. అనంతరం అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నన్ ఆది శ్రీనివాస్‌కు పూలమాలలు,



శాలువాతో ఘనంగా సత్కరించారు. తదనంతరం అర్బన్ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కె.వసంత్ కుమార్, సీనియర్ మాస్టర్, మున్సిపల్ కౌన్సెలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## త్వరలోనే కలికోట-సూరమ్మ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం

### -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త :



రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, త్వరలోనే కలికోటసూరమ్మ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రుద్రంగి గ్రామ శివారులోని కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులను అధికారులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్టు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి కట్టుబడి ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. గతంలో ప్రాజెక్టు పనుల కోసం దీక్షలు, ధర్నాలు, నిరసనలు చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఎక్కువభూభాగానికి నీరు అందించే ప్రాజెక్టుల్లో ఈ ప్రాజెక్టును చేర్చి నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి అయితే దాదాపు43వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్ గండి నారాయణ, నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సనుగుల ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రంలో డిప్యూటేషన్‌పై వెళ్లిన ఏంఎల్‌హెచ్‌పి

### -ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులు

చందుర్తి ప్రభాత వార్త:

చందుర్తి మండలం మారుమూల గ్రామం సనుగుల ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రంలో (ఎంఎల్ హెచ్ పి ) మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ అధికారి రెండు నెలల క్రితం డిప్యుటేషన్ పై వేములవాడ కు వెళ్లడంతో మారుమూల గ్రామంలో నిరుపేదలకు వైద్య సేవలు అందడం లేదు, సనుగుల గ్రామానికి అనుబంధంగా రెండు గిరిజన తండాలు, ఒక గంగిరెద్దుల కాలనీ ఉంది, ఈ కాలనీ ప్రజలు ప్రతిరోజు ఉప ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య సేవలు పొందు తున్నారు, గ్రామ సర్పంచి ఇతర ప్రజా ప్రతినిధులకు తెలవకుండా ఎం ఎల్ హెచ్ పి డిప్యుటేషన్‌పై వెళ్లడంతో ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయి, సనుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సనుగుల, రామారావుపల్లి, దేవుని తండా, జలపతి తండా, గంగిరెద్దుల కాలనీ ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారు, ముఖ్యంగా గర్భిణీ మహిళలు, బాలింతలు, చిన్నారుల టీకాలు ఇతరత్ర సేవలు ఈ ఉపరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్నాయి, ఈ ఉప ఆరోగ్య కేంద్రంలో మొదటి ఏఎన్ఎం పోస్టు కూడా ఖాళీగా ఉంది, కేవలం రెండవ ఏఎన్ఎం రేణుక అన్నీ తానై ఉప ఆరోగ్య కేంద్రంలో సేవలు అందిస్తుంది, ఇక్కడ పని చేస్తున్న ఎం ఎల్ హెచ్ పి జిల్లా ఆరోగ్యశాఖ అధికారులను మచ్చిక



చేసు కొని డిప్యుటేషన్‌పై వేములవాడకు వెళ్లినట్లు తెలిసింది, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సనుగుల ఉప ఆరోగ్య కేంద్రంలో ఏం ఎల్ హెచ్ పి ని నియమించాలని గ్రామ సర్పంచి బోడిగే లావణ్య అనిల్, గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా శాలివాహన జయంతి వేడుకలు

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండలం కేంద్రంలో ఆదివారం శాలివాహనులా ఆరాధ్య దైవం శాలివాహన చక్రవర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాలివాహన సంఘం అధ్యక్షుడు వంగపల్లి పరశురాములు మాట్లాడుతూ ప్రపంచ రాజకీయ చరిత్రలో గతించిన చక్రవర్తులు, రాజులు, ప్రధాన మంత్రుల జయంతులు, వర్ధంతులు మాత్రమే నిర్వహించుకుం టున్నా మన్నారు. శక పురుషుడుగా కేవలం శాలివాహనుడికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కాశీరాం సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి నాయకులు వంగపల్లి శ్రీనివాస్ వంగపల్లి రామ్ మనోహర్ గుమ్మడిదారి దుర్గయ్య కనకయ్య భిక్కనూరి సత్తయ్య నారాయణ ఇద్దగిరి కిషన్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్సవాలకు కదలిన రైతులు

**చందుర్తి ప్రభాతవార్త** సిద్దిపేట జిల్లా నర్మెట్ట లో ఆదివారం జరిగిన రైతు ఉత్సవాల కార్యక్రమానికి చందుర్తి మండలం రామన్నపేట గ్రామం నుండి పెద్ద ఎత్తున రైతులు తరలి వెళ్లారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భారీ రైతు బహిరంగ సభకు చందుర్తి మండలం లో అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు తరలి వెళ్లారు, రైతు మహోత్సవంలో ముఖ్యమంత్రి ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ప్రారంభించారు, అలాగే రాష్ట్రంలో 70 లక్షల మందికి 9వేల కోట్ల రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భీమరాజు కనకరాజు తెలిపారు, భీమరాజు కనకరాజు ఆధ్వర్యంలో రామన్నపేట గ్రామ రైతులు బొడ్డు రాజయ్య తిప్పని శంకర్, పొంచెట్టి సురేందర్, తిప్పని వెంకటి, గడ్డమీది శంకర్, చింతం ముత్తయ్య, మెరుగు అరుణ్,కుమార్, దుమ్మా అరుణ్ బొడ్డు దేవమల్లయ్య తరలి వెళ్లారు.



## మాటలు జీరో.. పనిలో హీరో

### - సర్పంచ్ మల్లేశం మాస్ స్టైల్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం లోని నాగయ్య పల్లె గ్రామ సర్పంచ్ చింతపంటి మల్లేశం తన కృషి, సేవా భావంతో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. మహిళా సంఘం భవనం నూతనంగా నిర్మిస్తున్న సందర్భంలో, ఈరోజు ఉదయం లేవగానే స్వయంగా పనిలో పాల్గొని అందరి ప్రశంసలు అందుకున్నారు.పదవిలో ఉన్న వ్యక్తి అయిన ప్పటికీ, సాధారణ కార్మికుడిలా పారా పట్టుకుని పనిచేయడం గ్రామ ప్రజలను ఆకట్టుకుంది. నాయకత్వం అంటే కేవలం మాటలు కాదు, పనితో చూపించాలి అనే భావాన్ని ఆయన ప్రదర్శించారు.గ్రామ అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, వినయం, సేవా దృక్పథం ఆయనను నిజమైన ప్రజా నాయకుడిగా నిలబెడుతోంది. గ్రామ ప్రజలు అంటున్నారు.

## నేడు చందుర్తిలో వీరబ్రహ్మేంద్రస్వామి నాటకం

**చందుర్తి ప్రభాతవార్త** చందుర్తి మండల కేంద్రంలో సోమవారం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు చందుర్తి సర్పంచ్ పులి సత్తయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ తెలిపారు, ఆదివారం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చందుర్తి లో వీరబ్రహ్మేంద్రస్వామి నాటకాన్ని, చరిత్ర కథను ప్రదర్శించడం జరుగుతుందని ఈ నాటక చరిత్రను పలు గ్రామాలను నుండి ప్రజలు తరలి వచ్చి వీక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో షిరిడి మల్లేశం, దేవుదు మల్లేశం, మేడిశెట్టి రాజు సాధు సజ్జన భజన మండలి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## విహారయాత్రలో విద్యార్థులకు విజ్ఞానం



**ప్రభాతవార్త-కోనరావుపేట:** విహారయాత్రలో విద్యార్థులకు విజ్ఞానం పెరుగుతుందని ప్రధానోపాధ్యాయులు మదన్ లాల్ అన్నారు పి. ఎం.శ్రీ ఎం.పి.పి ఎస్ కోనరావుపేట పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా ఆదివారం రామప్ప దేవాలయం , లక్నవరం , వరంగల్ ఖిల్లా ,వేయి స్తంభాల గుడి, భద్రకాళి టెంపుల్ సందర్శించారు . ఈ యాత్రలో రామప్ప దేవాలయం యొక్క విశిష్టతను,లింగరూపంలో ఉన్న రుద్రదేవుణ్ణి,రంకె వేయడానికి రెడీగా ఉన్న నందీశ్వరుని, దారం వీగెంత రంధ్రాలున్న పిల్లర్ల విశిష్టతను, నృత్య భంగిమలను సూచించే శిల్పాలు, కాకతీయుల పాలన గొప్పతనం గూర్చి శిలాఫలకాలు రామప్ప చెరువు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించి తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయకుమార్, భాస్కర్ ,రాము, వెంకటేష్ సంజీవ్, శృతి ,అనూష , రాధ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 4వ రోజు వైభవంగా పూజలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాల్లో భాగంగా 4వ రోజు పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ఆదివారం వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల స్వామివారికి పంచోపనిషత్తు విధానంలో అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ రామ చంద్రస్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామ నవరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు రామాయణ పారాయణం, శ్రీ రామ గీత, ఆధ్యాత్మిక రామాయణ పారాయణాలను ఏకాంతంగా నిర్వహించారు. సాయంత్రం 4:30గంటలకు శంకర మఠంలో రామయణ ప్రవచనం నిర్వహించినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.

# మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన

## -500 మందికి పైగా వైద్య పరీక్షలు
## -సీతారామ సేవాసదన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణంలో సీతారామ సేవా సదన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ఊహించని విధంగా విజయవంతమైనది. స్థానిక తమ చెరువు కట్ట సీతారామకళ్యాణ మండలంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో మంథని పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వందల సంఖ్యలో హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా కిమ్స్ హాస్పిటల్స్ సహకారంతో శ్రీ సీతారామ సేవా సదన్ నిర్వాహకులు ఏర్పాటుచేసిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరం లో వివిధ వైద్య విభాగాలకు చెందిన హైదరాబాదులో నిపుణులైన డాక్టర్లు పాల్గొని రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ బి. సాయి ఫణి చంద్ర (సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ , హెడ్ - రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్స్), డాక్టర్ శ్వేతా పెండ్యాల (సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ స్పైన్ సర్జన్), డాక్టర్ విశాల్ కుమార్ చిటీకేశి (సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్), డాక్టర్ నవ్యశ్రీ యనిగల్ల (కన్సల్టెంట్ పీడియాట్రిక్ హీమాటో ఆంకాలజిస్ట్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్), డాక్టర్ డిడ్డి హరిప్రకాష్ (సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ఆర్థ్రోస్కోపిక్



రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్), డాక్టర్ రోషన్ కుమార్ జైస్వాల్ (కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్, కాంప్లెక్స్ ట్రామా సర్జన్), డాక్టర్ నవ వికాస్ యు. కంటి అండ్ టీం (చీఫ్ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్), డాక్టర్ గ. కిషోర్ గల్లా (కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్), డాక్టర్ శ్రీ వర్ధన్ జాస్తి (కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్), డాక్టర్ సాయి స్నేహిత వెలుగులేటి (కన్సల్టెంట్ యూరో గైనకాలజిస్ట్, లాపరోస్కోపిక్ సర్జన్), డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి పాల్గొనగా శ్రీ సీతారామ సేవా సదన్ అధ్యక్షులు కే వి ఎల్ ఎన్ హరిబాబు, ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల గణపతి, ఉపాధ్యక్షులు కొల్లారం శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పల్లి ప్రహ్లాద్, కోశాధికారి అంబరీష్ తో పాటు నిర్వాహకులు పాల్గొన్నారు.

# సూరయ్య పల్లె అభివృద్ధికి నిరంతరం కృషి

## సిసి రోడ్లకు భూమి పూజ చేసిన సర్పంచ్

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం సూరయ్య పల్లె గ్రామాభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో తాము నిరంతరం కృషి చేస్తామని సూరయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు అన్నారు. ఆదివారం గ్రామంలోని రైతువేదిక నుండి తేనుగగూడెం వరకు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి పోచమ్మ దేవాలయం వరకు రూ.15 లక్షల రూపాయలతో ఈజీఎస్ నిధుల తో నిర్మించే సీసీ రోడ్డుకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూరయ్య పల్లి గ్రామ అభివృద్ధికి వివిధ రూపంలో నిధులను అభివృద్ధి పనులకు మంజూరు చేయించుకోవడానికి మంత్రి శ్రీధర్ బాబు సహకారం తీసుకుంటామని ఆయన అన్నారు. కాగా సూరయ్యపల్లె గ్రామాభివృద్ధికి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరెల్లి సుచిత వరుణ్ గౌడ్ ,వార్డు సభ్యులు భీముని చిన్న స్వామి ,సుంకరి శ్రావణ్ ఆర్ల క్రాంతి ,ఆకుల సందీప్ ,రేపాక దుర్గమ్మ శ్రీనివాస్, జెంజర్ల అమరేందర్ ,రావుల బానమ్మ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకుల కిరణ్ , కాంగ్రెస్ నాయకుడు ఆరేళ్ల కిరణ్ గౌడ్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిసి రోడు పనులను ప్రారంభించిన సర్పంచ్



**రామగిరి ప్రభాతవార్త:** రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈజీఎస్ నిధులు 10 లక్షల రూపాయలు సీసీ రోడ్లకు నిధులు మంజూరు కాగా గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయము వద్ద సిసి రోడ్ పనులను కొబ్బరికాయ కొట్టి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి రహదారులు కీలకమని ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేసి గ్రామాలలో మౌలిక వసతులు కల్పిస్తుందని అన్నారు ముఖ్యంగా మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ అభివృద్ధికి అనేక సంక్షేమ నిధులు తీసుకొచ్చి అన్ని రంగాల్లో నియోజవర్గాన్ని ముందుకు తీసుకెళ్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరాల మహేశ్వరరావు, ఆలయ చైర్మన్ కొర కొప్పుల సత్యనారాయణ గౌడ్,ఉప సర్పంచ్ జనగామ సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్సవాల బహిరంగ సభకు
## తరలి వెళ్లిన రైతులు




**రామగిరి ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలపెట్టిన రైతు ఉత్సవాల బహిరంగ సభకు ఆయిల్ ఫామ్ సాగు సందర్శనకు మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రామగిరి మండల రైతులు ఆదివారం ప్రత్యేక బస్సుల్లో తరలి వెళ్లారు. మండలంలోని కల్వచర్ల సుందిళ్ల, ఆదివారం పేట క్లస్టర్ల నుండి రైతులు, అధిక సంఖ్యలో ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. తరలి వెళ్ళిన వారిలో సర్పంచులు, కొండ మంజుల శ్రీనివాస్, ముస్కుల నరేందర్ రెడ్డి పేరాల మహేశ్వరరావు, ఎలువాక ఓదెలు, ఉడుత శంకర్ యాదవ్‌తో పాటు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

## ముఖ్యమంత్రి సభకు
## తరలి వెళ్లిన కన్నాల రైతులు

మంథని రూరల్ ప్రభాతవార్త :

రైతు భరోసా నిధులను మంజూరు చేసే కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఏర్పాటు చేసిన రైతు బహిరంగ సభకు మంథని మండలం కన్నాల గ్రామంలో నుండి రైతులు ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు. ఆదివారం సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సభకు ప్రత్యేక వాహనంలో రైతులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని దానిలో భాగంగానే ఆదివారం రైతు భరోసా నిధులను విడుదల చేస్తుందని ఆయన అన్నారు.



# మంథని వార్త

## శాత్రాజుపల్లిలో బోరు ప్రారంభం

### -ఎలక్షన్‌లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
### -సర్పంచ్ చొప్పరి సంపత్

ముత్తారం, ప్రభాతవార్త:



ఎలక్షన్‌లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం అని పారుపల్లి సర్పంచ్ చొప్పరి సంపత్ పేర్కొన్నారు. ఆదివారం ముత్తారం మండలం పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధి శాత్రాజ్ పల్లి గిరిజన బిడ్డలు పడుతున్న నీటి కష్టాలను తీర్చేందుకు కొత్త బోరు వేయించారు. గతంలో వాగు ఉప్పొంగడం వల్ల నీటి సమస్య తలెత్తేదని, ముఖ్యంగా ఎండాకాలంలో బోరులో నీళ్లు లేక ప్రజలు ఇబ్బంది పడేవారని చొప్పరి సంపత్ వివరించారు. మాజీ జడ్పీటీసీ నాయినేని జగన్మోహన్ రావు కొబ్బరికాయ కొట్టి ఈ బోరును ప్రారంభించగా నీరు పుష్కలంగా పడటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడ శ్యామల బాపు, ముంజం అంజయ్య, ముంజం మల్లయ్య, గట్టయ్య, శ్రీకాంత్, శంకర్, అశోక్, రమేష్ ఉన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీకి బేద సంపత్ రాజీనామా

ముత్తారం, ప్రభాతవార్త:



బి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బేధ సంపత్ ఆదివారం తెలిపారు. వ్యక్తిగత కారణాల వలన బి.ఆర్.ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, మండల అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీలో కొనసాగిన కాలంలో అండగా నిలిచిన పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ తన రాజీనామా లేఖను పంపినట్లు వివరించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను
## ప్రారంభించిన సర్పంచ్

మంథని రూరల్ ప్రభాతవార్త;

మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ ప్రారంభించారు. గ్రామపంచాయతీ ఆవరణలో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను కూడా మంత్రి సహకారంతో అమలు చేస్తామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గువ్వల రాజమల్లు ,వార్డు సభ్యులు చిలువేరి కోమలత మల్లయ్య, దేవ రమాదేవి సమ్మయ్య, పోగుల లక్ష్మణ్ , కాసు ధర్మరాజు, ఏదండ్ల సుజాత కుమార్, కాంగ్రెస్ నాయకులు పోగుల సాగర్, తోట మల్లయ్య,గ్రామ యూత్ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, చేరుకుతోట భగత్, తుండ్ల సందీప్, రంగు ధనుంజయ్, చల్ల మదనయ్య, నీర్ల నరసయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి

### దారిలో గ్రామ ప్రజలతో ఆప్యాయంగా ముచ్చట

గొల్లపల్లి, ప్రభాతవార్త :





మండలంలోని వెనుగుమట్ల బొంకూర్ గ్రామ శివారులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పురోహితులు పూర్ణకుంభంతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం, నేటి నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు వేసవి కాలం దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, వాహన పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించి, స్వామివారి చిత్రపటం మరియు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయానికి వెళ్తున్న దారిలో వెనుగుమట్ల గ్రామంలో ఎండ తీవ్రత కారణంగా చెట్ల నీడలో విశ్రాంతి తీసుకుంటున్న గ్రామస్తులను గమనించి తన వాహన శ్రేణిని ఆపించారు. వాహనం నుంచి దిగిన మంత్రి గ్రామ ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. మంత్రిని ప్రత్యక్షంగా చూసిన గ్రామస్తులు ఆశ్చర్యానికి గురై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు తమ వార్డులో ఉన్న సమస్యలను మంత్రికి వివరించారు. ముఖ్యంగా సీసీ రోడ్డు నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి అవసరమైన నిధులు మంజూరు చేసి సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి హామీతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లాల రాంగోపాల్ రెడ్డి, వెలుగుమట్ల ,బొంకూరు గ్రామాల సర్పంచ్ లు నక్క స్రవంతి జమలాకర్, ముల్కల శిరీష శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కోరికలు తీర్చే వెనుగుమట్ల వెంకన్న స్వామి

### నేటి నుండి 25వ తేదీ వరకు

### వైభవంగా బ్రహ్మోత్సవాలు.. భారీగా తరలిరానున్న భక్తజనం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



భక్తుల కోరిన కోరికలు తీర్చే దేవుడిగా పేరొందిన వెనుగుమట్ల బొంకూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి (వెంకన్న స్వామి) జాతర ఉత్సవాలు నేటి నుండి ప్రారంభమై 25వ తేదీ వరకు ఘనంగా నిర్వహించబడనున్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. తెలుగు నూతన సంవత్సరం ఉగాది అనంతరం ఐదవ రోజు ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల–బొంకూర్ గ్రామాల శివారులో, సదాజల వాగు ఒడ్డున ప్రశాంత వాతావరణంలో వెలసిన ఈ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పరిసర ప్రాంత ప్రజలకు ఇలవేల్పుగా నిలుస్తోంది. జగిత్యాలకు సుమారు 19 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ క్షేత్రానికి ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించగా, భక్తుల సందడితో ప్రాంగణం కళకళలాడుతోంది. 23వ తేదీ (సోమవారం): అభిషేకం, స్వామివారి కళ్యాణం, పల్లకి సే24వ తేదీ (మంగళవారం): డోలోత్సవం, రథోత్సవం25వ తేదీ (బుధవారం): ఉదయం ఆలయం చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదక్షిణ, ఎడ్ల బండ్ల పోటీలుఉత్సవ విగ్రహాలతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహణ, అనంతరం ఏకాంత సేవతో కార్యక్రమాల ముగింపు26వ తేదీ (గురువారం): గాయత్రి పరివార్ శాంతి కుంజ్ ఆధ్వర్యంలో పంచకుండాత్మక గాయత్రి మహాయజ్ఞం. మూడు రోజుల పాటు భక్తులకు దాతలచే అన్న ప్రసాదం అందించనున్నారు. ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఇరు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

### భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశాం

–ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లాల రాంగోపాల్ రెడ్డి



జాతర ఉత్సవాలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన ఏర్పాట్లు చేశాం భక్తులకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేకంగా త్రాగునీటి సదుపాయ. అలాగేవేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎండ తీవ్రత నుంచి భక్తులు ఉపశమనం పొందేందుకు ఆలయ పరిసర ప్రాంతాల్లో చలువ పందిర్లు ఏర్పాటు భక్తులు సౌకర్యంగా దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు తీసుకున్నాం

# ధర్మపురి వార్త

## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త:



భరణి నక్షత్రం పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ యమధర్మరాజు ఆలయంలో ఆదివారం అర్చకులు, వేద పండితులు అభిషేకం నిర్వహించారు. ఉదయం వేలలో స్వామివారికి పురుష సూక్తం, శ్రీ లక్ష్మీ సూక్తం, మన్య సూక్తంతో పూజలు నిర్వహించారు. అనంతరం అభిషేకం నిర్వహించారు. తదుపరి హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా, స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శ్రీ యమధర్మరాజు ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకుని పూజలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం కోస్నూర్ పల్లి గ్రామానికి చెందిన కొరండ్ల రాజిరెడ్డి తోపాటు అదే గ్రామానికి చెందిన గంగన్న అనే వ్యక్తి ఇటీవల మరణించగా మృతుల కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం పరామర్శించారు. అలాగే మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### జగిత్యాల ధరూర్ ప్రీమియర్ లీగ్ 2 విజేతగా ధరూర్ డామినేటర్స్

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండల ధరూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న కీర్తిశేషులు అత్తినేని చంద్రయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ ధరూర్ ప్రీమియర్ లీగ్ 2 ఆదివారంతో ఘనంగా ముగిసింది. అత్తినేని రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో ధరూర్ డామినేటర్స్ జట్టు అద్భుత విజయాన్ని అందుకుని ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన తుది పోరులో ధరూర్ డామినేటర్స్ ,లెజెండ్ వారియర్స్ జట్లు తలపడ్డాయి. ఇరు జట్లు గెలుపు కోసం చివరి వరకు పోరాడగా, సమష్టి కృషితో ధరూర్ డామినేటర్స్ విజయం సాధించింది. రన్నరప్‌గా నిలిచిన లెజెండ్ వారియర్స్ జట్టు కూడా క్రీడా స్ఫూర్తిని చాటుకుంది. విజేతగా నిలిచిన ధరూర్ డామినేటర్స్ జట్టుకు టోర్నమెంట్ నిర్వాహకుడు అత్తినేని రమేష్ 6,666 రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన లెజెండ్ వారియర్స్ జట్టుకు 4,444 రూపాయల నగదు, ట్రోఫీని బహూకరించారు. ఈ ముగింపు కార్యక్రమంలో ధరూర్ గ్రామ సర్పంచ్!!శీలం సురేందర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి టోర్నమెంట్లు దోహదపడతాయని తెలిపారు. ఈ క్రీడా వేడుకను విజయవంతం చేసిన క్రీడాకారులకు, క్రీడాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.



# హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది

## –విశోక తీర్థ స్వామి

ధర్మపురి, ప్రభాతవార్త:

హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని విశోక తీర్థ స్వామి అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ధర్మపురి మండలం జైన గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మండపంలో ఆదివారం హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విశోక తీర్థ స్వామి ప్రసంగిస్తూ మన ధర్మాన్ని, దేవాలయాలను మనమే కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని, ఎలాంటి భేదాలు లేకుండా జీవనాన్ని సాగించాలని సూచించారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అలాగే జగిత్యాల కు చెందిన వైద్యులు ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సూచించారు. చివరగా



చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించగా కార్యక్రమానికి హాజరైన వారు తిలకించారు. ఈ కార్యక్రమంలో జైన, కోస్నూర్ పల్లె, మగ్గిడి, రాజారం గ్రామాల సర్పంచులు గడ్డి లక్ష్మి, ఎన్నం రమాదేవి, పత్తి ప్రభాకర్, జెల్ల బుచ్చన్న ఉత్సవ సమితి అధ్యక్షులు చిగిరి భూమారెడ్డి , మాజీ ఉపసర్పంచ్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

### భట్టికి ధన్యవాదాలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని కలిసి, ప్రజా సంక్షేమ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు వారికి జగిత్యాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది జగదీశ్వర్ ధన్యవాదాలు తెలియజేశారు.



# గోదావరిపై వినూత్న నిరసన

## ■సీఎంకు పిండప్రదానం చేసిన కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త:
గోదావరిలో సాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు వినూత్న నిరసన చేపట్టారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణ శివారులో ఎండిపోయిన గోదావరి ఇసుక తిన్నెలపై ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతీకాత్మకంగా పిండప్రదానం చేయడం సంచలనంగా మారింది.

### ■'గోదావరి కన్నీటి గోస'కు సంవత్సరం

గోదావరిలో నీటి విడుదల కోసం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన 'గోదావరి కన్నీటి గోస' పాదయాత్రకు సంవత్సరం పూర్తైన సందర్భంగా ఈ నిరసన నిర్వహించారు. 180 రోజుల పాటు సాగిన పాదయాత్ర అనంతరం కూడా సమస్య పరిష్కారం కాలేదని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండిన గోదావరి నది మధ్యలోనే నిరసన వేదికను ఏర్పాటు చేసిన పార్టీ శ్రేణులు గ్రామీణ ఆటపాటల రూపంలో ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మహిళా నాయకురాళ్లు కూడా పాల్గొని పాటలు, నృత్యాలతో రైతుల కష్టాలను ప్రతిబింబించారు. సాగునీటి కొరతతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ విధంగా ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రాజెక్టు దెబ్బతిన్న భాగాలకు మరమ్మత్తులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహించడం వల్లే గోదావరిలో నీటి నిల్వలు తగ్గి రైతులకు సాగునీరు అందడం లేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో దెబ్బతిన్న పిల్లర్లు, ఇతర భాగాలను అత్యవసరంగా



పునరుద్ధరిస్తేనే పరిస్థితి మెరుగవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని సాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు ఇంకా మురికి నీటినే వినియోగించాల్సిన పరిస్థితి ఉందని కోరుకంటి చందర్ ఆరోపించారు. తాగునీటి వంటి ప్రాథమిక అవసరాల విషయంలో కూడా ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

### ■నినాదాలతో మార్మోగిన తీరాలు

నిరసన కార్యక్రమం అంతటా బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. సాగునీరు అందించాలి, కాళేశ్వరం ప్రాజెక్టును పునరుద్ధరించాలి, రైతులను కాపాడాలంటూ డిమాండ్ చేశారు. ఎండిపోయిన గోదావరి మధ్యలో గ్రామీణ ఆటపాటలతో నిరసన తెలపడం స్థానికంగా చర్చనీయాంశమైంది. రైతుల సమస్యలను వినూత్నంగా వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యమని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపు ఐలయ్య యాదవ్, మురళీధర్ రావు, తాళ్ల రాజయ్య, తోకల రమేష్, కర్క సుజాత, కృష్ణవేణి, పద్మ, అచ్చ వేణు, బొడ్డుపెల్లి శ్రీనివాస్, మెడి సదానందం, కిరణ్ జీ, రామరాజు, బాలరాజు, దాసరి తదితరులు పాల్గొన్నారు.

# నాకు సీఎం రేవంత్ అన్యాయం చేశారు

**▶20 నెలలు అనేక ఇబ్బందులు అవమానాలు ఎదుర్కొన్న**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నాకు అన్యాయం చేసినవారిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకరని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదివారం జగిత్యాలలో సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి వల్ల నా గౌరవానికి భంగం కలిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 20 నెలల పార్టీలో తనకు జరిగిన అవమానం ఇబ్బందులు కాంగ్రెస్ పార్టీలో ఎవరికి జరగవద్దని పేర్కొన్నారు42 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాకు జగిత్యాల ఎమ్మెల్యే తో పాటు సీఎం కూడా అన్యాయం చేశారని వాపోయారు. నాకు రేవంత్ అంటే గౌరవం ఉన్నా... నా సమస్యకు పరిష్కారం ఆయన దగ్గర కూడా లేదన్నారు. 10 మంది ఎమ్మెల్యేలను పార్టీ వ్యవహారాలకు దూరం పెట్టగలరా అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలను జీవన్ రెడ్డి ప్రశ్నించారు.

# ప్రజాపాలనకు నిదర్శనం
# మహిళా సమైక్య భవన నిర్మాణాలు

**⬟డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**

**⬟రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీతో కలిసి సంఘ భవనానికి భూమి పూజ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మహిళలను అన్ని రంగాల్లో ముందుంచాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజాపాలనకు నిదర్శనమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీతో కలిసి మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ స్వగ్రామమైన గంభీరావుపేట గ్రామ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయింపు జరుగుతున్నట్లు వెల్లడించారు. మండల కేంద్రంలో మూడు మహిళా సమాఖ్య భవన నిర్మాణాలకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లుగారి పద్మ, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్, సిరిసిల్ల బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ లతోపాటు స్థానిక నాయకులు పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**◆పేద విద్యార్థులకు అందుబాటులోకి ఉన్నత విద్య**

**◆సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ప్రభాతవార్త, పెగడపల్లి:



పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో రూ. 30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పను లకు, పెగడపల్లి మోడల్ స్కూల్ లో రూ. 10 లక్షలతో నూతనంగా నిర్మిం చిన వంటశాలను మంత్రి ప్రారంభించారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లా డుతూ 26 27 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక కిచెన్ షెడ్ ల నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో మరిన్ని మార్పులు తీసుకువచ్చి సామాన్యులకు ఉన్నత విద్య అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, స్థానిక సర్పంచ్ ఒరుగాల అరుణ శ్రీనివాస్, పి ఆర్ డిఈ అశ్విన్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు కదారి తిరుపతి, చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్, మోగిన పెల్లి గోపాల్, మేక సుధాకర్ రెడ్డి, గంధ్ర వెంకటరావు, ఒరిగల కొమురెల్లి, చాట్ల ప్రశాంత్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌ను రోగాల మయం చేయకండి

**✱ఆరోగ్యం మహాభాగ్యం... చెత్తతో అది శూన్యం**

**✱ డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై అఖిలపక్షం ఆగ్రహం**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:
ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే హుజురాబాద్ ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని స్థానిక ప్రజలు, నాయకులు మండిపడుతున్నారు. హుజురాబాద్ పట్టణ శివారులోని గణేష్ నగర్ – సిర్సపల్లి మధ్య గల గుట్టల్లో ప్రభుత్వం ప్రతిపాదించిన భారీ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ఆదివారం స్థానిక విఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

### ✱ ప్రజల ఆందోళన... ముప్పు పొంచి ఉన్న వ్యాధులు...

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో కోట్లాది రూపాయలతో ఇక్కడ చెత్తను దగ్ధం చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్లతో పాటు జమ్మికుంట, హుస్నాబాద్ వంటి పలు మున్సిపాలిటీల నుండి ప్రతిరోజూ దాదాపు 8 టన్నుల చెత్తను ఇక్కడికి తరలించి తగులబెడతారని, దీనివల్ల ఓజోన్ పొరకు నష్టం కలిగించే కాడ్మియం వంటి విష వాయువులు వెలువడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల చుట్టుపక్కల 15 కిలోమీటర్ల మేర ప్రజలు శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్, చర్మ వ్యాధుల బారిన పడతారని, నీరు, వాతావరణం పూర్తిగా కలుషితమవుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా డీఎన్ఏ దెబ్బతినే



ప్రమాదం ఉందని మేధావులు ఆందోళన వ్యక్తం చేశారు.

### ✱ఉద్యమ కార్యాచరణ...

జవహర్ నగర్, మడికొండ అనుభవాలను చూసైనా ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టును అడ్డుకోవడానికి అఖిలపక్షం ఆధ్వర్యంలో రాజకీయాలకతీతంగా కమిటీలు వేసి ముఖ్యమంత్రిని కలవడం, నిరంతరాయంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టడం, ప్రతిరోజూ వివిధ వర్గాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, ముక్కెర రాజు, పోల్నాని రామారావు, వర్దినేని రవీందర్ రావు, కట్కూరి మల్లారెడ్డి, కొండల్ రెడ్డి, కౌశెట్టి కుమార్, బెల్లి రాజయ్య, వేల్పుల ప్రభాకర్, రాముల కుమార్, వెంకట్ రెడ్డి, వెంకట రాజం, ఎల్లయ్య, వెంకన్న, మార్త రవీందర్, నారాయణ రెడ్డి, శంతన్ రెడ్డి, సమ్మయ్య, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడుకుందాం.. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం

**జగిత్యాల ప్రెన్యూర్స్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత కార్యక్రమం**

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల పట్టణంలోని స్థానిక కొదండరామాలయం గ్రౌండ్‌లో జగిత్యాల బిజినెస్ కమ్యూనిటీ "జగిత్యాల ప్రెన్యూర్స్" ఆధ్వర్యంలో ఆదివారం ప్లాస్టిక్ శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఆదివారం నిర్వహించే క్రమబద్ధమైన కార్యక్రమాల్లో భాగంగా ఈ వారం పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక కార్యకర్త మధుసూదన్ నాగిరెడ్డి సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్లాస్టిక్ వల్ల ప్రకృతికి జరుగుతున్న హానిని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జగిత్యాల ప్రెన్యూర్స్ సభ్యులందరూ గ్రౌండ్ పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి, ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించి, రాబోయే తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతి వారం ఏదో ఒక సేవా కార్యక్రమంతో ముందుకు సాగుతున్న జగిత్యాల ప్రెన్యూర్స్ తీరును స్థానికులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రెన్యూర్స్ సభ్యులు, స్థానిక యువత, పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

